RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాల్లో
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో
అనుభవం ఉన్న వారు
నియోజకవర్గ, జిల్లా విలేకరులు కావలెను
స్థానిక వార్తల సేకరణ
ఫోటోలు, వీడియోలు సేకరించగల వారు
రచనా నైపుణ్యం కలిగి ఉండాలి
ప్రజలతో మమేకం కాలిగిన వారు అధిక ప్రాధాన్యం
ఆసక్తగల వారు వెంటనే సంప్రదించండి
మిగితా వివరాల కోసం
9391832673

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :200 | సోమవారం నవంబర్ 16, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

ప్రధాని మోదీతో సీఎం రేవంత్ భేటీ



దిల్లీ: ప్రధాని నరేంద్రమోదీ (ూవీ వీశీఎఱ)తో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి (=వఝుఱ్ష్ట్ర =వఎఎఎ) భేటీ అయ్యారు. మంత్రులు ఉత్తమ్, వాకిటి శ్రీహరితో కలిసి ప్రధానిని కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ఎల్‌నినో వల్ల తెలంగాణలో ఏర్పడిన కరవు పరిస్థితులు, దీనికి సంబంధించిన ప్యాకేజీ నిధులపై ప్రధానిని సీఎం కోరారు. తెలంగాణ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు, ఖేలో ఇండియా పోటీల ప్రారంభానికి మోదీని రేవంత్ ఆహ్వానించారు.

ఇటలీ నాయకుడి 'ఓట్ చోర్' కామెంట్స్..

రాహుల్‌పై మండిపడ్డ భాజపా

- భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీయుల జోక్యాన్ని ప్రోత్సహిస్తున్నారని ఆరోపణ.
- హైదరాబాద్ భారత్ సమ్మిట్‌లో ఇటలీ నేత వివాదాస్పద వ్యాఖ్యలు.



ఇంటర్నెట్‌డెస్క్: భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ రాజకీయ నాయకులు జోక్యం చేసుకొనేలా రాహుల్ పురిగొల్పుతున్నారని భాజపా తీవ్ర ఆరోపణలు చేసింది. ఇటలీ వామపక్ష పీఈసీ నాయకుడు జియాకోమో ఫిల్‌బెక్ హైదరాబాద్‌లో జరిగిన భారత్ సమ్మిట్‌లో 'ఓట్ చోర్ గద్దీ చోడ్' అని వ్యాఖ్యానించడం దుమారం రేపుతోంది. ఆయన ఈ వ్యాఖ్యలు చేయడాన్ని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తప్పుపట్టారు.

2లో

కోస్తాంధ్రకు తరచూ తుపాన్ల ముప్పు..

శాశ్వత పరిష్కారం చూపాలి: చంద్రబాబు



- 1.43 లక్షల హెక్టార్లలో పంట నష్టం.
- 1.86 లక్షల మంది రైతులకు నష్టం.
- కేంద్ర బృందం 4 జిల్లాల్లో 60 ప్రాంతాల పరిశీలన.
- 24 గంటల్లోనే విద్యుత్, రహదారుల పునరుద్ధరణ.
- తూర్పుగోదావరిలో 80%, ఏలూరులో 90% వరి పంట నష్టం.

2లో

అనుమతుల విషయంలో చొరవ చూపాలని ప్రధానిని కోరాం

- ప్రధాని మోదీతో సీఎం రేవంత్ బృందం భేటీ.
- సాగునీటి ప్రాజెక్టులపై చర్చ.
- పర్యావరణ అనుమతుల్లో జాప్యాన్ని వివరించాం.
- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు సహకరించాలని కోరాం.



2లో

రాహుల్ వెంట అలా పరుగులు తీయడమేంటి?

- కాంగ్రెస్, భాజపా నేతల పదవులకు గౌరవం లేదు.
- రాహుల్ బైక్ వెంట మంత్రులు పరుగులు తీశారు.
- సీఎం రేవంత్ గాంధీ కుటుంబానికి బాడీగార్డ్‌గా మారారు.
- గతంలో అమిత్‌షా చెప్పులు బండి సంజయ్ మోశారు.

తెలంగాణ ఆత్మగౌరవాన్ని రెండు జాతీయ పార్టీలు గుర్తించడం లేదు.



హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్, భాజపా నేతల పదవులకు గౌరవం లేనట్లుందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (ఖు=) అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో గిగ్ వర్కర్ల ర్యాలీ సందర్భంగా చోటు చేసుకున్న పరిణామాలపై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. గాంధీ కుటుంబానికి సీఎం రేవంత్‌రెడ్డి బాడీగార్డుగా మారారని విమర్శించారు. "హైదరాబాద్ పర్యటనకు వచ్చిన రాహుల్‌గాంధీ బైక్ వెంట మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు పరుగులు తీశారు. రాహుల్ వెంట అలా పరుగులు తీయడమేంటి? గతంలో కేంద్రమంత్రి బండి సంజయ్.. అమిత్ షా చెప్పులు మోశారు. తెలంగాణ ఆత్మగౌరవం ఉన్న గడ్డ. ఈ రెండు జాతీయ పార్టీలు ఇప్పటికీ దాన్ని అర్థం చేసుకోవడం లేదు" అని కేటీఆర్ అన్నారు.

కివీస్‌తో ఐదో వన్డేలో విజయం.. సిరీస్ భారత్ వశం



న్యూజిలాండ్ పర్యటనలో టీమ్‌ఇండియా ఇప్పటికే టీ20 సిరీస్‌ను కైవసం చేసుకోగా.. ఇప్పుడు ఐదు వన్డేల సిరీస్‌ను కూడా దక్కించుకుంది.

2లో

ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన వైఎస్ షర్మిల



హైదరాబాద్: ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆదివారం హైదరాబాద్‌లో కలిశారు. తన కుమార్తె అంజలిరెడ్డి వివాహ వేడుకకు విచ్చేసి... కాబోయే వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ ఆహ్వాన పత్రిక అందజేశారు.

అశ్రునయనాల మధ్య నటుడు గిరిబాబు అంత్యక్రియలు పూర్తి



ప్రముఖ నటుడు గిరిబాబు అంత్యక్రియలు ఆయన స్వగ్రామం రావినూతలలో బంధు, మిత్రుల అశ్రు నయనాల మధ్య ముగిశాయి.

2లో

రామోజీరావు జయంతి.. హైదరాబాద్‌లో 'ట్రిబ్యూట్ వాక్', తెలుగు రాష్ట్రాల్లో బైక్ ర్యాలీలు



2లో

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపాదకీయం

రెండు దశాబ్దాలకు పథకం!

జెన్-జీ ఉద్యమాలు ఊపందుకోవడం, వామపక్ష భావజాలం ఉన్నవారు క్రియాశీలం కావడంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభ మసకబారుతోందన్న భావన ఏర్పడుతున్నప్పటికీ క్షేత్ర స్థాయి పరిస్థితులు అలా ఉండబోవని చెబుతున్నారు. ఓట్ చోరీ ఉద్యమాన్ని మాత్రమే నమ్ముకుని కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుండగా 2034 వరకు అనుసరించాల్సిన ఎత్తుగడలపై ప్రధాని మోదీ దృష్టి సారించారు.

లోక్‌సభ నియోజకవర్గాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య కూడా పెంచబోతున్నారు. ఏపీ పునర్విభజన చట్టంలో పేర్కొన్న విధంగా అసెంబ్లీ నియోజకవర్గాలను పెంచుతారా? లేక లోక్‌సభ నియోజకవర్గాల వలె శాసనసభ సీట్ల సంఖ్యను 50 శాతం పెంచుతారా! అన్నది త్వరలో స్పష్టమవుతుంది.

నియోజకవర్గాల పెంపు జరగాలంటే నియోజకవర్గాల పునర్విభజన జరగాలి. ఈ ప్రక్రియను పాలక పక్షాలు తమకు అనుకూలంగా మలచుకోవడం సహజం. 2009 ఎన్నికలకు ముందు ఉమ్మడి ఏపీలో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. అప్పుడు సీఎంగా ఉన్న రాజశేఖర రెడ్డి టీడీపీ బలంగా ఉన్న నియోజకవర్గాలలో కొంత భాగాన్ని ఇతర నియోజకవర్గాలలో కలిపేశారు. అలా చేయడం ద్వారా 2009 ఎన్నికల్లో పరిస్థితిని తనకు అనుకూలంగా మలచుకున్నారు.

ఇక జమిలి ఎన్నికలకు సంబంధించిన చట్టం కూడా త్వరలో ఆమోదం పొందితే తెలంగాణలోనూ 2029లోనే ఎన్నికలు జరుగుతాయి. అయితే పొడిగించబోయే ఆరు నెలల కాలానికి సీఎంగా రేవంత్‌ను కొనసాగిస్తారా? లేక గడువు ముగియగానే రాష్ట్రపతి పాలన విధిస్తారా? అన్నది ఇప్పుడే చెప్పలేం.

ఏ కారణం వల్లనైనా తెలంగాణలో ఎన్నికలు 2028లోనే జరిగి కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తే ఆయన యథావిధిగా ఏపీలో జగన్మోహన్ రెడ్డి గెలుపు కోసం ప్రయత్నిస్తారు. ఏపీ సీఎం చంద్రబాబు కూడా తన పలుకుబడిని ఉపయోగించి తెలంగాణలో ఎన్నికలను ఆర్నెల్లు ఆలస్యంగా జరిపేలా కృషి చేసే అవకాశం లేకపోలేదు. క్రమంగా బలపడుతున్న బీఆర్ఎస్‌ను ఎన్నికల నాటికి బలహీనపరచడం కోసం బీజేపీ పెద్దలు వ్యూహ రచనలో నిమగ్నమై ఉన్నారు. ఆరు నెలలు ఆలస్యంగా ఎన్నికలు జరిపిస్తే రాజకీయంగా తమకు ప్రయోజనకరం అని భావిస్తే బీజేపీ పెద్దలు అందుకు మొగ్గు చూపకుండా ఎలా ఉంటారు?

లోక్‌సభతో పాటు శాసనసభ ఎన్నికలు జరగడం కేసీఆర్‌కు సహజంగానే ఇష్టం ఉండదు. అయితే ప్రస్తుతానికి ఆయన కేంద్ర పెద్దలను ప్రభావితం చేయగల స్థితిలో లేరు.

దేశవ్యాప్తంగా లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య పెరగబోతోందా? లోక్‌సభ నియోజకవర్గాలతో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాలలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య కూడా పెరగబోతున్నదా? 2029 ఎన్నికల నాటికి ఈ పెంపు ప్రక్రియ పూర్తి అవుతుందా? ఈ ప్రశ్నలకు అవుననే సమాధానం లభిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఈ దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. అదే సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ నిర్ణయాన్ని అడ్డుకోవడానికి ఇండీ కూటమి శతవిధాలా ప్రయత్నిస్తోంది. నియోజకవర్గాల పెంపుతో పాటు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న కృతనిశ్చయంతో మోదీ ప్రభుత్వం ఉంది. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పెంపునకు ఎన్డీయేలోని కొన్ని భాగస్వామ్య పక్షాలు కూడా సుముఖంగా లేనందున జనాభాతో నిమిత్తం లేకుండా అన్ని రాష్ట్రాలలోనూ 50 శాతం సీట్లను పెంచాలన్న నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వం వచ్చింది. అయితే ఇందుకు రాజ్యాంగ సవరణ అవసరం. నియోజకవర్గాల పెంపు, మహిళల రిజర్వేషన్లు యథాతథంగా ఆమోదం పొందాలంటే పార్లమెంటు ఉభయ సభల్లో మూడింట రెండు వంతుల మంది సభ్యులు మద్దతు ప్రకటించాలి. ఈ కారణంగానే కొద్ది రోజుల క్రితం మోదీ ప్రభుత్వం ఈ దిశగా చేసిన ప్రయత్నం విఫలమైంది. మూడింట రెండు వంతుల సభ్యుల మద్దతు సమకూరని కారణంగా బిల్లు వీగిపోయింది. ఆ సమయంలో జెన్--జీ ఉద్యమం కూడా తీవ్ర స్థాయిలో ఉన్నందున మోదీ ప్రభుత్వం పట్టుదలకు పోకుండా పార్లమెంటు సమావేశాలను ప్రొరోగ్ చేయకుండా వాయిదా వేసి, మూడింట రెండు వంతుల మెజారిటీ సమకూర్చుకోవడంపై దృష్టి కేంద్రీకరించింది. తెర వెనుక ప్రయత్నాలు ఫలించడంతో ఇండీ కూటమిలోని పార్టీలు చీలిక పేలికలయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ నెలాఖరులోపు పార్లమెంటు సమావేశాలు ప్రారంభించి సంబంధిత బిల్లు ఆమోదం పొందడం కోసం కేంద్రం రంగం సిద్ధం చేసుకుంది. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు ఈ మేరకు సమాచారం కూడా ఇచ్చారు. కేంద్రం ప్రతిపాదిస్తున్న బిల్లులు వీగిపోవాలంటే 180 మందికి పైగా సభ్యుల మద్దతు అవసరం. ఇండీ కూటమిలోని భాగస్వామ్య పక్షాలు చీలిపోవడం, డీఎంకే పార్టీ కాంగ్రెస్‌కు దూరమవడంతో బిల్లును వ్యతిరేకించే వారి సంఖ్య 150కి మించదన్న అభిప్రాయం ఉంది. ఇదే అదనుగా భావిస్తున్న మోదీ ప్రభుత్వం చకచకా పావులు కదుపుతోంది. నియోజకవర్గాల పెంపు విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకంత పట్టుదలగా ఉంది? అదే సమయంలో బిల్లులను అడ్డుకోవాలని ఇండీ కూటమి... ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎందుకు భావిస్తోంది? ఈ ప్రశ్నలకు ఆసక్తికర సమాధానం లభిస్తోంది. జనాభాతో నిమిత్తం లేకుండా అన్ని రాష్ట్రాలలో ఎంపీ సీట్ల సంఖ్యను 50 శాతం పెంచడం వల్ల ఎవరికీ నష్టం జరగదు అన్న వాదన ఉంది. ఇది నిజం కూడా! జనాభా ప్రాతిపదికన అయితే దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందన్న ఆందోళన వ్యక్తంకావడంతో కేంద్ర ప్రభుత్వం ఒక మెట్టు దిగి అన్ని రాష్ట్రాలలో 50 శాతం సీట్లు పెరిగేలా బిల్లులో సవరణ ప్రతిపాదించడానికి సిద్ధపడింది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ మేరకు పార్లమెంటులో ప్రకటించారు. అయినా కాంగ్రెస్ పార్టీ అప్పట్లో బిల్లును వ్యతిరేకించింది. తాము బిల్లును ఎందుకు వ్యతిరేకిస్తున్నామో ఇండీ కూటమి, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఇంతవరకూ స్పష్టంగా చెప్పలేదు. అయితే ఆ పార్టీ ఈ ప్రతిపాదనను వ్యతిరేకించడానికి కారణం లేకపోలేదు. నియోజకవర్గాల పెంపు జరగాలంటే నియోజకవర్గాల పునర్విభజన జరగాలి. ఈ ప్రక్రియను పాలక పక్షాలు తమకు అనుకూలంగా మలచుకోవడం సహజం. 2009 ఎన్నికలకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర రెడ్డి ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ బలంగా ఉన్న నియోజకవర్గాలలో కొంత భాగాన్ని ఇతర నియోజకవర్గాలలో కలిపేశారు. అలా చేయడం ద్వారా 2009 ఎన్నికల్లో పరిస్థితిని తనకు అనుకూలంగా మలచుకున్నారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగిన అన్ని సందర్భాలలో ఇదే విధంగా జరుగుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో కొంత కాలం క్రితం అసోంలో లోక్‌సభ నియోజకవర్గాలను ప్రత్యేకంగా పునర్విభజన చేశారు. నాటి పునర్విభజనను భారతీయ జనతా పార్టీ తనకు అనుకూలంగా మలచుకుంది. సమీప భవిష్యత్తులో అసోంలో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను గెలుచుకోలేని విధంగా నియోజకవర్గాల రూపురేఖలను మార్చివేశారు. అసోంలోని ధుబ్రి లోక్‌సభ నియోజకవర్గం ఇందుకు నిదర్శనం. ఆ రాష్ట్రంలోని మెజారిటీ ముస్లింలు అందరినీ ఈ నియోజకవర్గంలో కలిపివేశారు. ఈ కారణంగా ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తూ వస్తోంది. గత ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి రకీబుల్ హుస్సేన్ మెజారిటీ ఎంతో తెలుసా? ఏకంగా 10 లక్షలా 12 వేల ఓట్ల మెజారిటీతో ఆయన గెలిచారు. అయితే ఇంత మెజారిటీ లభించినందుకు కాంగ్రెస్ పార్టీ సంతోషించలేని పరిస్థితి ఎదురైంది. అప్పటి వరకు వివిధ లోక్‌సభ నియోజకవర్గాలలో ఓటర్లుగా ఉండిన ముస్లింలను ధుబ్రి నియోజకవర్గంలో కలపడం వల్ల మెజారిటీ విషయంలో రికార్డులు బద్దలు కొట్టినప్పటికీ కాంగ్రెస్‌కు దక్కాల్సిన మరో ఆరు లోక్‌సభ సీట్లలో పార్టీ ఓడిపోయింది. 'సర్'కు వ్యతిరేకంగా ఓట్ చోరీ అంటూ పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీ అప్పట్లో అసోంలో జరిగిన పునర్విభజనను పట్టించుకుని పోరాడి ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి ఉండేది కాదేమో? ధుబ్రి నియోజకవర్గం ఏర్పాటులో ఎదురైన చేదు అనుభవంతో కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు మొత్తంగా నియోజకవర్గాల పెంపు నిర్ణయాన్నే వ్యతిరేకిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అసలు అంతరంగం ఇదే! అయితే ఆ విషయాన్ని పార్టీ బహిరంగంగా చెప్పలేని పరిస్థితి. ధుబ్రి నియోజకవర్గంలో అంత మెజారిటీ రావడానికి ముస్లింలు అందరూ గంపగుత్తగా కాంగ్రెస్‌కు ఓటు వేయడమే కారణం. ఈ విషయం బయటకు చెప్పుకొంటే కాంగ్రెస్ పార్టీపై ముస్లింల పార్టీ అనే ముద్ర పడే అవకాశం ఉంది. మెజారిటీ హిందువులు పార్టీకి దూరమవుతారు. జమ్మూ కశ్మీర్‌లో కొన్ని నియోజకవర్గాల పునర్విభజన కూడా ఇలాగే చేశారట. అసోం--జమ్మూ కశ్మీర్ ఫార్ములాను దేశవ్యాప్తంగా అమలుచేస్తే సమీప భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రాలేదన్న భయం ఆ పార్టీ నాయకులను వేధిస్తోంది. ఈ కారణంగానే ఏదో ఒక అభ్యంతరం చెప్పి నియోజకవర్గాల పెంపును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తోంది. అయితే కేంద్రంలోని బీజేపీ పెద్దలు మాత్రం నియోజకవర్గాల సంఖ్యను పెంచడంతో పాటు పునర్విభజనను తమకు అనుకూలంగా చేపట్టి పార్టీ విజయావకాశాలను పటిష్ఠం చేసుకోవాలన్న పట్టుదలతో ఉన్నారు.

ఎడిటర్ చైతన్య

రామోజీరావు జయంతి.. హైదరాబాద్‌లో 'ట్రిబ్యూట్ వాక్', తెలుగు రాష్ట్రాల్లో బైక్ ర్యాలీలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: వాకథాన్ పాల్గొన్న రామోజీ గ్రూపు సీఎండీ కిరణ్, మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్

రామోజీ గ్రూపు వ్యవస్థాపకులు రామోజీరావు జయంతి (నవంబర్ 16)ని పురస్కరించుకుని గ్రూపు ఉద్యోగులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. తెలుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలు, ప్రదర్శనలు చేపట్టారు. హైదరాబాద్‌లో 'ట్రిబ్యూట్ వాక్' పేరిట వాకథాన్ నిర్వహించారు. నగరంలోని జలవిహార్ వద్ద ప్రారంభమైన వాక్‌లో రామోజీ గ్రూపు సీఎండీ కిరణ్, మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్‌తో పాటు పెద్ద ఎత్తున రామోజీ గ్రూపు ఉద్యోగులు పాల్గొన్నారు. జలవిహార్ నుంచి 3 కి.మీ మేర ఇది కొనసాగింది. ఈ వాకథాన్ ద్వారా రామోజీరావుకు ఘనంగా నివాళులర్పిస్తున్నట్లు శైలజా కిరణ్ తెలిపారు.

హైదరాబాద్‌లో వాకథాన్‌లో పాల్గొన్న రామోజీగ్రూపు ఉద్యోగులు

తెలంగాణలో వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, సంగారెడ్డి, జగిత్యాల, మహబూబ్‌నగర్, నల్గొండ, సూర్యాపేట, నిజామాబాద్.. ఏపీలో విజయవాడ, విశాఖపట్నం, చిత్తూరు, తిరుపతి, కాకినాడ, గుంటూరు, కడప, అనంతపురం, కర్నూలు, మచిలీపట్నం, మంగళగిరి తదితర ప్రాంతాల్లో బైక్ ర్యాలీలు, ప్రదర్శనలు చేపట్టారు. తిరుపతిలో మార్గదర్శి కార్యాలయం నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ తుడా కార్యాలయం కూడలి, శ్రీనివాసం, మామిడికాయల మండి, అన్నమయ్య కూడలి, ఎంఆర్ పల్లి కూడలి, బాలాజీ కాలనీ మీదుగా కొనసాగింది. చిత్తూరులో మార్గదర్శి కార్యాలయం నుంచి హైరోడ్డు, కట్టమంచి, మురకంబట్టు, కట్టమంచి - కొంగారెడ్డిపల్లి, గాంధీ విగ్రహం కూడలి, గిరింపేట, కాజూరు, దర్గా సర్కిల్, ప్రభుత్వ ఆసుపత్రి, చర్చి వీధి మీదుగా కొనసాగింది. 9 మందికి రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డులు

కాకినాడలో మార్గదర్శి కార్యాలయం నుంచి సర్పవరం జంక్షన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. మెయిన్ రోడ్డు, జగన్నాథపురం, దేవాలయం వీధి మీదుగా ఇది కొనసాగింది. గుంటూరులో హిందూ కళాశాల వద్ద ఉన్న మార్గదర్శి కార్యాలయం నుంచి కలెక్టరేట్, కంకరగుంట ఫ్లైఓవర్, పట్టాభిపురం, హనుమయ్య కంపెనీ, బృందావన్ గార్డెన్స్ మీదుగా బైక్ ర్యాలీ చేపట్టారు. ఆయా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున రామోజీగ్రూపు సంస్థల ఉద్యోగులు పాల్గొన్నారు. రామోజీరావు అందించిన సేవలు, ఆశయాలను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు.

భారత వైమానిక రంగానికి అమెరికా కఠిన పరీక్ష!



దిల్లీ: అమెరికాకు చెందిన ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ బృందం సోమవారం దిల్లీ రానుంది. ఐదు రోజుల పాటు భారత్‌లో పర్యటించనుంది. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా భారత్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (ణ+జూా) అవసరమైన నియంత్రణ చట్టాలను కలిగి ఉందో లేదో పరిశీలించనుంది. శిక్షణ పొందిన సిబ్బంది, సంస్థాగత సామర్థ్యాలు ఉన్నాయో లేదో పరీక్షించనుంది. దాదాపు 200కుపై ప్రశ్నలకు ఎఫ్ఏఏ సమాధానాలు రాబట్టే అవకాశం ఉన్నట్లు డీజీసీఏ వర్గాలు వెల్లడించాయి. ఎఫ్ఏఏ నిర్వహించే ఇంటర్నేషనల్ ఏవియేషన్ సేఫ్టీ అసెస్‌మెంట్ (ఐఏఎస్ఏ)లో కేటగిరి 1 స్థానాన్ని నిలబెట్టుకునేందుకు భారత్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న తరుణంలో ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది.

ఎఫ్ఏఏ ఏం పరీక్షిస్తుంది?

అంతర్జాతీయ విమానయాన భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా డీజీసీఏ వ్యవహరిస్తుందా.. లేదా? అనే అంశంపై ఎఫ్ఏఏ ప్రధానంగా దృష్టి సారిస్తుంది. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ (ఐసీఏవో) భద్రత ప్రమాణాలను డీజీసీఏ సమర్థంగా అమలు చేస్తుందో లేదో పరిశీలిస్తుంది. దేశ విమానయాన చట్టాలు, పౌర విమానయాన కార్యకలాపాలను నియంత్రించే నిబంధనలు, భద్రతా ప్రమాణాలు, సిబ్బంది సాంకేతిక అర్హతలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. విమాన సిబ్బందికి లైసెన్సులు, విమాన ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసేందుకు పటిష్ఠ వ్యవస్థలు ఉన్నాయో లేదో ఆరా తీస్తుంది. ఎయిర్ లైన్స్ కార్యకలాపాలను నియంత్రించేందుకు, ఉల్లంఘనల గుర్తింపు, చర్యల గురించి తెలుసుకుంటుంది.

కేటగిరీ 1 రేటింగ్‌తో భారత్‌కు ఉపయోగమేంటి?

ఐఏఎస్ఏ ప్రోగ్రామ్‌లో కేటగిరీ 1 రేటింగ్‌ను నిలబెట్టుకునేందుకు భారత్ ప్రయత్నిస్తోంది. ఐసీఏవో భద్రత ప్రమాణాలను సమర్థంగా అమలు చేసినప్పుడే ఎఫ్ఏఏ ఈ రేటింగ్ ఇస్తుంది. కేటగిరీ -1లో ఉన్న దేశాల నుంచి తమ దేశానికి ఎయిర్‌లైన్ సేవలను విస్తరించుకునేందుకు అమెరికా అవకాశం కల్పిస్తుంది. అదే కేటగిరీ-2లో ఉంటే అమెరికాలో ఎయిర్‌లైన్స్ సేవల విస్తరణకు అవకాశం ఉండదు. అప్పటికి కొనసాగుతున్న సేవలపైనా ఎఫ్ఏఏ నిఘా పెడుతుంది. 2014లో భారత్ కేటగిరీ-2కి పడిపోయింది. మళ్లీ 2015లో కేటగిరి-1 రేటింగ్‌కు చేరుకుంది. వేగంగా విస్తరిస్తున్న భారత విమానయాన రంగానికి ఈ గుర్తింపు చాలా అవసరం. కేవలం అమెరికా మార్కెట్‌లోకి ప్రవేశించడానికి మాత్రమే కాకుండా.. భారతదేశ విమానయాన నియంత్రణ వ్యవస్థపై విశ్వాసాన్ని బలోపేతం చేయడానికి కూడా ఎఫ్ఏఏ ఆడిట్ సహకరిస్తుంది.

సీఎం కార్యక్రమంలో మాట్లాడనీయలేదని.. మైక్‌ను విసిరికొట్టిన ఎమ్మెల్యే: వీడియో వైరల్

ఇంటర్నెట్ డెస్క్: ఉత్తరాఖండ్ పితోరాగఢ్ జిల్లాలో నిర్వహించిన జౌల్జీబీ జాతరలో శనివారం రాజకీయ దుమారం చెలరేగింది. వేదికపై మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదంటూ ఆగ్రహంతో ధార్చుల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే హరీశ్ సింగ్ ధామి మైక్‌ను విసిరికొట్టారు.

శనివారం జౌల్జీబీ జాతరకు హాజరైన ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కొంత సమయం తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆ తర్వాత ఎమ్మెల్యే హరీశ్ సింగ్ ధామి తన మద్దతుదారులతో కలసి వేదికపై చేరి గందరగోళం సృష్టించారు. జాతరకు అధ్యక్షుడిగా ఉన్న తనకు ముఖ్యమంత్రి సమక్షంలో మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేదని.. ఆ తర్వాత మాట్లాడేందుకు ప్రయత్నించినా మైక్‌ను ఆపేశారని ఆగ్రహంతో మైక్‌ను విసిరికొట్టారు. వేదికపై ఉన్న పోడియాన్ని, కుర్చీలను పడేశారు. రాష్ట్ర

అనుమతుల విషయంలో చొరవ చూపాలని ప్రధానిని కోరాం

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: పర్యావరణ అనుమతుల విషయంలో చొరవ చూపాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీని కోరామని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్, వాకిటి శ్రీహరి, ఉన్నతాధికారులు ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. భేటీ అనంతరం మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు.

"ఇరిగేషన్ విషయాలకు సంబంధించి ప్రధాని మోదీతో చర్చించాం. రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధాని సహకారం కోరాం. పర్యావరణ అనుమతుల విషయంలో ఎదురైన ఇబ్బందులపై చర్చించాం. పర్యావరణ అనుమతులు లేకపోవడం వల్ల ప్రాజెక్టుల పనులు ఆగిపోయాయి. అనుమతుల కోసం పర్యావరణ మంత్రిత్వశాఖ జాప్యం చేస్తోందని వివరించాం. తుమ్మిడిహెట్టి- ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ప్రాముఖ్యతను ప్రధానికి వివరించాం. మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి ఒప్పించాలని ప్రధానిని కోరాం. సమ్మక్క-సారక్క బ్యారేజీపై ప్రధాని మోదీతో చర్చించి, అనుమతులపై వేగం పెంచేలా చూడాని విజ్ఞప్తి చేశాం. పరిహారం ఎంతైనా చెల్లిస్తామని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి ఇప్పటికే తెలిపాం" అని ఉత్తమ్ వివరించారు.

కోస్తాంధ్రకు తరచూ తుపాన్ల ముప్పు.. శాశ్వత పరిష్కారం చూపాలి: చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: మురసు తుపాను రాష్ట్రానికి రూ.2,484 కోట్లకుపైగా నష్టం మిగిల్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర బృందానికి తెలిపారు. 1.43 లక్షల హెక్టార్లలో పంటలు దెబ్బతినగా, 1.86 లక్షల మంది రైతులు నష్టపోయారని వివరించారు. దెబ్బతిన్న ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేసిన కేంద్ర బృందం.. ముఖ్యమంత్రితో వర్చువల్‌గా సమావేశమైంది. కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యులు.. రెండు బృందాలుగా విడిపోయి బాపట్ల, పల్నాడు, ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల్లో దాదాపు 60 ప్రాంతాలను సందర్శించారు. దెబ్బతిన్న పంట పొలాలు, రహదారులు, కాలువలు, ఇళ్లు, విద్యుత్ వ్యవస్థలను పరిశీలించారు.

రైతులు, మత్స్యకారులతో నేరుగా మాట్లాడి నష్టం వివరాలు సేకరించారు. ఎల్‌నినో ప్రభావానికి తోడు ఒకేసారి రెండు తుపాన్లు రావడంతో రాష్ట్రానికి భారీ నష్టం జరిగిందని చంద్రబాబు కేంద్ర బృందానికి వివరించారు. తుపాను గమనాన్ని ముందుగానే అంచనా వేసి సహాయక చర్యలు చేపట్టామని, 24 గంటల్లోనే రహదారులు, విద్యుత్, మొబైల్ నెట్‌వర్క్ సేవలను పునరుద్ధరించామని తెలిపారు. పంట నష్టపోయిన రైతులకు బీమా పరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రభావిత ప్రాంతాల్లో అదనపు రేషన్ కూడా పంపిణీ చేశామని చెప్పారు. కోస్తాంధ్రకు తుపాన్ల ముప్పు తరచూ ఉంటున్నందున శాశ్వత పరిష్కారంగా మౌలిక వసతులను మరింత పటిష్ఠం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఇందుకు కేంద్రం ప్రత్యేకంగా సహకరించాలని కోరారు. పది రోజుల్లో నష్టంపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. తాము పరిశీలించిన ప్రాంతాల్లో ఫ్లాష్ ఫ్లడ్స్‌తో గ్రామీణ రహదారులు, విద్యుత్ స్తంభాలు భారీగా దెబ్బతిన్నాయని కేంద్ర బృందం వెల్లడించింది. వరి పంటకు తూర్పుగోదావరిలో 80 శాతం, ఏలూరులో 90 శాతం వరకు నష్టం జరిగినట్లు గుర్తించామని తెలిపింది. మామిడి, బొప్పాయి వంటి ఉద్యాన పంటలకూ తీవ్ర నష్టం వాటిల్లిందని వివరించింది. పంటల బీమా ప్రీమియం అధికంగా ఉండటంతో పత్తి రైతుల్లో చాలామంది బీమా చేయించుకోలేకపోయారని తెలిపింది. కచ్చా ఇళ్లు కోల్పోయిన కుటుంబాలు, గిరిజనులు, ప్రకృతి వ్యవసాయ రైతులకు ప్రత్యేక సాయం అందించాలని సూచించింది.

ఇటలీ నాయకుడి 'ఓట్ చోర్' కామెంట్స్..

మొదటిపేజీ తరువాయి

"భారత్‌ను అవమానించినప్పుడు ఎవరైనా నవ్వడం మీరు చూశారా..? నేను అడిగేది.. భారత్‌ను అవమానించేందుకు విదేశాలకు వెళ్లే వ్యక్తి గురించి కాదు" అని పేర్కొన్నారు. సీఎం కార్యక్రమంలో మాట్లాడనీయలేదని.. మైక్‌ను విసిరికొట్టిన ఎమ్మెల్యే: వీడియో వైరల్ మరోవైపు హోంశాఖ మంత్రి అమిత్‌షా కూడా మహారాష్ట్రలో జరిగిన ర్యాలీలో స్పందించారు. " వామపక్ష భావజాల ప్రచారకులను దేశ విదేశాల నుంచి కాంగ్రెస్ పిలిపించింది. కాంగ్రెస్ యువరాజు కూడా అక్కడికి వెళ్లారు. దానికి వాళ్లు 'భారత్ సమ్మిట్' అనే పేరు పెట్టారు. అంతర్జాతీయ సదస్సులో భారత్ కీర్తిని ప్రపంచ వ్యాప్తంగా మసకబార్చే పనిని రాహుల్ ఇప్పటికీ చేస్తున్నారు." అని విమర్శలు గుప్పించారు.

అశ్రునయనాల మధ్య నటుడు గిరిబాబు అంత్యక్రియలు పూర్తి

మొదటిపేజీ తరువాయి

ఒంగోలు: ప్రముఖ నటుడు గిరిబాబు అంత్యక్రియలు ఆయన స్వగ్రామం రావినూతలలో బంధు, మిత్రుల అశ్రునయనాల మధ్య ముగిశాయి. కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు కన్నీటి వీడ్కోలు పలికారు. ప్రకాశం జిల్లా రావినూతలలోని ఆయన నివాసం నుంచి మహాప్రస్థానం వరకు అంతిమయాత్ర సాగింది. గ్రామస్థులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నటుడు రఘుబాబు తన తండ్రి చితికి తలకొరివి పెట్టడంతో గిరిబాబు అంతిమ సంస్కారాలు పూర్తయ్యాయి. అంతకుముందు పలువురు ప్రముఖులు ఆయన భౌతికకాయం వద్ద నివాళులర్పించారు.

కివీస్‌తో ఐదో వన్డేలో విజయం.. సిరీస్ భారత్ వశం

మొదటిపేజీ తరువాయి

మౌంట్ మాంగనుయ్: న్యూజిలాండ్ పర్యటనలో టీమ్‌ఇండియా (స్లీ జం ×చీణ) ఇప్పటికే టీ20 సిరీస్‌ను కైవసం చేసుకోగా.. ఇప్పుడు ఐదు వన్డేల సిరీస్‌ను కూడా దక్కించుకుంది. ఆదివారం జరిగిన ఐదో వన్డేలో భారత్ 22 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను టీమ్‌ఇండియా 3-1తో కైవసం చేసుకుంది. తొలి రెండు వన్డేల్లో భారత్ గెలవగా.. మూడో వన్డే వర్షం కారణంగా రద్దయింది. నాలుగో మ్యాచ్‌లో కివీస్ గెలిచిన విషయం తెలిసిందే.

ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియా 42.1 ఓవర్లలో 209 పరుగులకు ఆలౌటైంది. లక్ష్యఛేదనలో కివీస్ 48.1 ఓవర్లలో 187 పరుగులకు ఆలౌటైంది. డీన్ ఫాక్స్‌క్రాఫ్ట్ (31) టాప్ స్కోరర్. నిక్ కెల్లీ (24), మిచెల్ శాంటర్న్ (24), విల్ యంగ్ (22), మైకేల్ బ్రాస్‌వెల్ (19), క్రిస్టియన్ క్లార్క్ (16) పరుగులు చేశారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ 3, అక్షర్ పటేల్ 2, సిరాజ్ 2, అకిబ్ నబీ, యశ్ ఠాకూర్, నమన్ ధిర్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

టీమ్‌ఇండియా బ్యాటర్లలో అక్షర్ పటేల్ (46; 55 బంతుల్లో), ఇషాన్ కిషన్ (46; 58 బంతుల్లో) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. రోహిత్ శర్మ (7), విరాట్ కోహ్లీ (5) నిరాశపర్చారు. శ్రేయస్ అయ్యర్ (22), రుతురాజ్ గైక్వాడ్ (18) రన్స్ చేశారు. చివర్లో మహ్మద్ సిరాజ్ (14లి; 20 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), అర్ష్‌దీప్ (14; 4 బంతుల్లో 2 సిక్స్‌లు) విలువైన పరుగులు రాబట్టారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

ఈ నెల 19న సీఎం రేవంత్ రెడ్డి సిద్దిపేటకు వస్తున్నారు

ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్ల

హైదరాబాద్ నవంబర్ 15 జన తెలంగాణ

ఈ నెల 19న సీఎం రేవంత్ రెడ్డి సిద్దిపేటకు వస్తున్నారనీ వ్యక్తం చేశారు

ఇందిరమ్మ బీమా కార్యక్రమాన్ని సిద్దిపేట వేదిక నుంచి ప్రారంభించబోతున్నారు.

రాష్ట్రంలో రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు రూ.5 లక్షల ఇందిరమ్మ బీమా కల్పించబోతున్నాం. అని

ఇందిరమ్మ బీమాతో పేదలకు ఒక ధీమా కల్పించబోతున్నాం. అని

మా సీఎం రేవంత్ రెడ్డి సిద్దిపేటకు వస్తానని చెప్పడంతోనే హరీష్ రావు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

సిరిసిల్లకు వస్తానని చెప్పాం.. వచ్చి చూపించాం.

సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి ర్యాలీలో కాంగ్రెస్ కార్యకర్తలు సునామీ సృష్టించారు. అని పేర్కొన్నారు

సిరిసిల్లలో కేటీఆర్ ఫామ్ హౌస్ వ్యవహారాలను, స్టార్ హోటళ్ల భాగోతాలను మా సీఎం బయటపెట్టారనీ

సిరిసిల్లలో కేటీఆర్ భయం ఏమిటో చూపించాం.. ఇక ఇప్పుడు హరీష్ రావు వంతు.

మామ కేసీఆర్‌ను అడ్డం పెట్టుకుని హరీష్ రావు సిద్దిపేటలో పాగా వేశాడనీ

కుమ్మక్కు రాజకీయాల్లో హరీష్ రావు దిట్ట. ఇతర పార్టీల నాయకులను ప్రలోభపెట్టి సిద్దిపేటలో గెలుస్తూ వస్తున్నాడు.

ఈసారి హరీష్ రావు ఆటలు సాగవు.

మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేటపై దృష్టి పెట్టారన్నారు

19 సభతో హరీష్ రావు పతనానికి కౌంట్‌డౌన్ మొదలవుతుంది.

ఇప్పటికే హరీష్ రావు ఫామ్ హౌస్‌లు, గెస్ట్ హౌస్‌లు, రంగనాయక సాగర్ భూముల వ్యవహారాలను బయటపెట్టాం.

మిల్చి మిల్క్ అనే మిల్క్ డెయిరీని పెట్టి ఆంధ్రా విద్యా సంస్థలు, ఆస్పత్రులకు ఎలా పాలు సప్లయ్ చేస్తున్నారో చెప్పాం.



19 సభలో హరీష్ రావు మరిన్ని భాగోతాలు బయటకు రాబోతున్నాయనీ అన్నారు

హరీష్ రావు నిజస్వరూపాన్ని సిద్దిపేట ప్రజలకు చూపిస్తాం.

కల్వకుంట్ల కుటుంబంలో ఆస్తుల పంపకాల్లో తేడా వచ్చి కవిత బయటకు వచ్చింది.

ఆమె ప్రత్యేకంగా టీఆర్ఎస్ అనే పార్టీ పెట్టుకున్నారు అని పేర్కొన్నారు

బీఆర్ఎస్ నుంచి తనను సస్పెండ్ చేయడానికి మూలకారణం హరీష్ రావు, సంతోష్ రావు అని మొదటి నుంచి చెబుతోంది.

హరీష్ రావును గుంటనక్కగా ఆమె అభివర్ణిస్తోంది.

హరీష్ రావు, సంతోష్ రావు అవినీతి వ్యవహారాలన్నీ పూసగుచ్చినట్లు వివరించిందనీ అన్నారు

సిద్దిపేటకు కవిత పోయిన మరోసారి హరీష్ రావు నిజస్వరూపం బయటపెట్టింది.

కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్ హౌస్‌కు ఎలా అక్రమంగా నీళ్లు తీసుకుపోతున్నాడో కవితే స్వయంగా చెబుతోందనీ

కవిత నిజాలు చెప్పడాన్ని తట్టుకోలేక బీఆర్ఎస్ నాయకులు ఆమెపై విరుచుకుపడుతున్నారు.

అది మీ రెండు పార్టీల విషయం. మీరిద్దరూ తిట్టుకోండి.. అవసరమైతే తన్నుకోండి.. మాకు అభ్యంతరం లేదు.

మీ విషయాల్లో మేం జోక్యం చేసుకోం. తెలంగాణ ప్రజలే అర్థం చేసుకుంటారు. అని తెలిపారు

కానీ కవిత వెనుక రేవంత్ రెడ్డి ఉన్నారని బీఆర్ఎస్ పార్టీ మాట్లాడిస్తోంది.

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రెస్‌మీట్ పెట్టి కవిత పార్టీని రేవంత్ రక్షణ సేనగా అభివర్ణించారు.

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను చూస్తే జాలేస్తుందనీ

బీఆర్ఎస్ పార్టీలో బలికా బకరా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. ఆ విషయం ఆయనకు తెలియడం లేదన్నారు

హరీష్ రావు, సంతోష్ రావు మెప్పు కోసం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హడావుడి చేస్తున్నాడు.

కవిత ఎందుకు పార్టీ పెట్టిందన్న విషయాన్ని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరిచిపోయాడు.

వాటాల పంపకాల్లో వచ్చిన తేడా వల్లనే కవిత సొంత పార్టీ పెట్టుకుంది.

ఈ విషయం అర్థం కాక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గాయి గాయి అవుతున్నాడు.

కవితకు రేవంత్ రెడ్డి స్క్రిప్ట్ ఇవ్వాల్సిన అవసరం లేదు. మీ భాగోతాలన్నీ ఆమెకు తెలుసు. అని తెలిపారు

ప్రగతి భవన్‌లో, ఫామ్ హౌస్‌లో పదేళ్లలో మీరు వేసిన వేషాలకు ప్రత్యక్ష సాక్షి కవిత.

పదేళ్లలో మీరు చేసినవి స్వయంగా చూసి ఇప్పుడు కవిత బయటపెడుతోంది.

కవిత ప్రశ్నలకు ఈ రోజు వరకు హరీష్ రావు, సంతోష్ రావు సమాధానం చెప్పలేదనీ

కవిత చేసిన అవినీతి ఆరోపణలపై నోరు మెదపలేదు.

హరీష్ రావుకు దమ్ము, ధైర్యం ఉంటే కవిత ప్రశ్నలకు ప్రెస్‌మీట్ పెట్టి సమాధానం చెప్పాలన్నారు

కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పలేని వాళ్లు మా భారత్ సమ్మిట్‌పై, గిగ్ వర్కర్స్ మీటింగ్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారు.

ఆరు గ్యారెంటీల అమలుకు కట్టుబడి ఉన్నాం. నాలుగున్నర లక్షల మందికి కొత్తగా పింఛన్లు ఇస్తున్నాం.

మీరు తన్నుకుని మాపై పడితే మాత్రం మర్యాదగా ఉండదు.

కవిత కూడా ఒట్టి ఆరోపణలు చేయకుండా దర్యాప్తు సంస్థల దగ్గరకు వెళ్లి ఫిర్యాదు చేయాలి. అని పేర్కొన్నారు

రేవంత్ రెడ్డితో అంటకాగుతున్నది మీ నాయకులే

హరీశ్ రావుపై ఆరోపణలు వచ్చిన ప్రతిసారి ఆర్ఎస్ ప్రవీణ్ స్పందించడం వెనుక మర్మమేమిటి?

సిద్దిపేటలో కల్వకుంట్ల కవిత చూపించిన డాక్యుమెంట్లన్నీ పబ్లిక్ డొమైన్ లో ఉన్నవే

అబద్ధపు ప్రచారాలతో అబద్ధాలు ఎప్పటికీ నిజం కాలేవు

తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకుల మండిపాటు

హైదరాబాద్ : నవంబర్ 15 జన తెలంగాణ

సీఎం రేవంత్ రెడ్డితో అంటకాగుతున్నది బీఆర్ఎస్ నాయకులే అన్న వాస్తవాన్ని ఆ పార్టీ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తించాలని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు కామెర నవీన్ కుమార్ సూచించారు. బంజారాహిల్స్ లోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర నాయకులు కామెర నవీన్ కుమార్, కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ చార్జి డాక్టర్ చిట్నేని రఘు, కంటోన్మెంట్ నియోజకవర్గ ఇన్ చార్జీ చింతల రాజలింగం, తుంగతుర్తి ఇన్ చార్జి సూరారపు కృష్ణవేణి, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షులు పడాల మనోజాగౌడ్, నేషనల్ మీడియా స్పోక్స్ పర్సన్ ఎంఏ అశ్వక్ తదితరులు వేర్వేరుగా మీడియాతో మాట్లాడారు. నవీన్ మాట్లాడుతూ, ప్రతినిత్యం ప్రజల కోసం పని చేస్తున్న కల్వకుంట్ల కవితను రాజకీయంగా ఎదుర్కోవడం చేతకాకనే రేవంత్ రెడ్డి వెనుక ఉండి టీఆర్ఎస్ ను నడిపిస్తున్నారనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డితో అంటకాగుతున్నది బీఆర్ఎస్ లోని ముఖ్య నేతలే అన్న విషయాన్ని ఆ పార్టీ నాయకత్వం గుర్తించాలన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ చెప్పిన కంపెనీ ఒక్క రూపాయి వ్యాపార లావాదేవీలు కూడా చేయకుండానే మూత పడిందని గుర్తు చేశారు. ఈ విషయంపై కవిత గతంలోనే స్పష్టత ఇచ్చినా రేవంత్ రెడ్డితో వ్యాపార సంబంధాలు ఉన్నాయనే తప్పుడు ఆరోపణలు పదే పదే చేస్తున్నారని మండిపడ్డారు.

మల్లన్నసాగర్ సిస్మిక్ జోన్ లో ఉన్నదనే విషయాన్ని నేషనల్ జియో ఫిజికల్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ (ఎన్ జీఆర్ఐ) పరిశోధన చేసి చెప్పిందని.. ఈ డాక్యుమెంట్ పబ్లిక్ డొమైన్ లో ఉందని తెలిపారు. ఇదే విషయమై అనేక పర్యాయాలు రౌండ్ టేబుల్ సమావేశాలు కూడా నిర్వహించి చర్చించారని గుర్తు చేశారు.



మల్లన్నసాగర్ నిర్మాణం విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మొండిగా వ్యవహరించిందని, భూకంపాలు వచ్చే ప్రమాదం.. ప్రభావంపై ఎలాంటి సర్వేలు చేయకుండానే 50 టీఎంసీల భారీ రిజర్వాయర్ నిర్మించారనే విషయాన్ని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) తమ నివేదికలోనూ ప్రస్తావించారని తెలిపారు. కాగ్ నివేదిక పబ్లిక్ డొమైన్ లో సింగిల్ క్లిక్ తో దొరుకుతుందనే వాస్తవం ఐపీఎస్ అధికారిగా పని చేసిన ప్రవీణ్ కు తెలియదా అని ప్రశ్నించారు. కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్, దానికి నీటిని తరలించే పంపుహౌస్ లపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ డిపార్ట్ మెంట్ ఏడాదిన్నర క్రితమే నివేదిక సమర్పించినా దానిని రేవంత్ రెడ్డి బయట పెట్టకపోవడానికి హరీశ్ రావుతో ఆయనకు ఉన్న లాలూచీ రాజకీయాలే కారణమని తెలిపారు. అయినా ఆ నివేదికను సీఎం పంపి కవితతో మాట్లాడించాడు అని ఆర్ఎస్ ప్రవీణ్ అనడం ఆయన మానసిక స్థితికి అద్దం పడుతుందన్నారు.

కొండపోచమ్మ సాగర్ లో అక్రమాలకు పాల్పడిన హరీశ్ రావు సన్నిహిత ఈఎన్సీలు మురళీధర్, హరిరామ్ సహా 28 మంది ఇంజనీర్లపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ డిపార్ట్మెంట్ రికమండ్ చేసిందని తెలిపారు. మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్షర్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) తో పాటు మరికొన్ని కాంట్రాక్టు సంస్థల నుంచి రూ.263.54 కోట్లు రికవరీ చేయాలని కూడా విజిలెన్స్ నివేదిక స్పష్టం చేసిందన్నారు. కవిత బహిర్గత పరిచిన విజిలెన్స్ రిపోర్ట్ అనేక మీడియా సంస్థల ప్రతినిధుల దగ్గర ఉందనే విషయాన్ని మరిచిపోయి ఆ నివేదిక కూడా కవిత ద్వారా సీఎం బయట పెట్టించాడు అని చెప్పడం ఆర్ఎస్ ప్రవీణ్ అవివేకానికి నిదర్శనమన్నారు. హరీశ్ రావు అవినీతిని, గత ప్రభుత్వం చేసిన అవినీతిని కల్వకుంట్ల కవిత బయట పెట్టడాన్ని ఆర్ఎస్ ప్రవీణ్ వ్యతిరేకిస్తున్నారా? గత ప్రభుత్వంలో అసలు అవినీతి జరగలేదని చెప్పదలుచుకున్నారా అనే విషయంపై ఆయన స్పష్టత ఇవ్వాలన్నారు. ఒకవేళ గత ప్రభుత్వంలో అవినీతి జరగలేదని చెప్పడమే ఆయన ఉద్దేశమైతే బీఆర్ఎస్ హయాంలో లక్ష కోట్ల అవినీతి జరిగిందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎందుకు ఆరోపణలు చేశారో ఆర్ఎస్ ప్రవీణ్ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

నిమ్స్ లో హెల్త్ మినిస్టర్ గా చేసిన అక్రమాలను సైతం ఆ హాస్పిటల్ ఫ్యాకల్టీ, జీపీఎఫ్ హోల్డర్స్ అసోసియేషన్ కవితకు లేఖ రాసిందని.. అదే లేఖను కవిత సిద్దిపేట మీడియా సమావేశంలో ప్రదర్శించడంతో పాటు మీడియాకు రిలీజ్ చేశారని తెలిపారు. నిమ్స్ లో అక్రమాలపై నివేదిక కూడా కవితకు ఇచ్చి సీఎం మాట్లాడించారు అని ఆర్ఎస్ ప్రవీణ్ చెప్పడం వెనుక అనేక కుట్రలు ఉన్నాయని అనుమానం వ్యక్తం చేశారు. ఐపీఎస్ అధికారిగా తెలంగాణ ఉద్యమకారుల రక్తం కళ్ల చూసినప్పుడు కూడా హరీశ్ రావుతో ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కలిసే ఉన్నారా అనే అనుమానం కలుగుతుందన్నారు. అప్పటి నుంచి ఇద్దరి మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి కాబట్టే మాజీ మంత్రిపై ఆరోపణలు వచ్చిన ప్రతిసారి ఆర్ఎస్ ప్రవీణ్ రియాక్ట్ అవుతున్నారని అన్నారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా వందలాది మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులకు మాయమాటలు చెప్పి తన వెంట తిప్పుకున్న ప్రవీణ్ కుమార్ తన స్వార్థం కోసం వాళ్లందరిని వదిలేసి బీఆర్ఎస్ చేరారని తెలిపారు. ఎంపీ టికెట్ సహా పక్కా ప్యాకేజీ మాట్లాడుకునే నీలి రంగు కండువా తీసేసి గులాబీ రంగు కండువా కప్పుకున్నారని.. ఈ మొత్తం వ్యవహారం వెనుక కూడా హరీశ్ రావు ఉన్నట్టుగా అనిపిస్తోందని అన్నారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం.. ఆడబిడ్డ ఏడ్చిన పార్టీ బాగుపడవనే విషయాన్ని బీఆర్ఎస్ పెద్దలు గుర్తు పెట్టుకోవాలన్నారు. ధైర్యం ఉంటే కవిత ఆరోపణలకు సమాధానం చెప్పాలే తప్ప ఆమె వ్యక్తిత్వ హననానికి పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

లక్ష్మీప్రియ వివాహానికి హాజరైన స్పీకర్

హైదరాబాద్ నవంబర్ 15 జన తెలంగాణ



హైదరాబాద్ నాగోల్ లోని శుభం కన్వెన్షన్‌లో ఆదివారం జరిగిన పెళ్లికి తెలంగాణ శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు. నాగోల్ ప్రాంతానికి చెందిన వీరమళ్ళ సత్యం గౌడ్ – విజయలక్ష్మి దంపతుల కూతురు లక్ష్మీప్రియ వివాహానికి హాజరైన స్పీకర్ నూతన వధూవరులు శ్రీదత్త్ గౌడ్ – లక్ష్మీప్రియలను ఆశీర్వదించారు.

నూతన దంపతులను ఆశీర్వదించి స్పీకర్ బయటికి వెళుతుండగా, అదే వివాహానికి హాజరైన తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎదురుగా తారసపడ్డారు. ఆ సమయంలో ఇద్దరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చేతులు జోడించి అభివాదం చేసుకుంటూ ముందుకు కదిలారు.

ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బిజెపి ఎస్టి మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు.

కరీంనగర్ నవంబర్ 15 జన తెలంగాణ



భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు రమావత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో భగవాన్ బిర్సా ముండా జయంతి, జాతీయ గౌరవ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, ఎస్టి మోర్చా నాయకులతో కలిసి బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల దోపిడీకి వ్యతిరేకంగా గిరిజనులను ఏకం చేసి, అటవీ హక్కులు, ఆదివాసీల ఆత్మగౌరవం కోసం భగవాన్ బిర్సా ముండా చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. గిరిజన సమాజం పట్ల ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం బిర్సా ముండా జయంతిని 'జనజాతీయ గౌరవ దివస్'గా ప్రకటించడం గిరిజనులకు దక్కిన గౌరవమని తెలిపారు.

గిరిజనుల సంక్షేమం, విద్య, ఆర్థిక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేలా ఎస్టీ మోర్చా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొట్టే మురళీకృష్ణ, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు గాజుల స్వప్న, కార్పొరేటర్లు బండ రమణ , వెస్ట్ జోన్ అధ్యక్షులు జాడి బాల్ రెడ్డి , ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు లావుడియా తిరుపతి నాయక్ కార్యదర్శి బానోత్ శివ నాయక్ సోషల్ మీడియా కోకన్వీనర్ మా లోతు దీక్షిత్ నాయక్ బిజెపి నాయకులు కార్యకర్తల తో పాటు జిల్లా ఎస్టీ మోర్చా పదాధికారులు, బిజెపి జిల్లా నాయకులు, కార్యకర్తలు గిరిజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హోరాహోరీగా రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే పోటీలు.

క్రీడలతో యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయి: కాటా శ్రీనివాస్ గౌడ్





పటాన్చెరు నవంబర్ 15 జన తెలంగాణ

పటాన్‌చెరు మండలం భానూర్ గ్రామంలోని స్నేహ ఫంక్షన్ హాల్‌లో పవర్ డ్రాగన్ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో చైర్మన్ గోపాల్ యాదవ్ సారథ్యంలో రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ పోటీలను ప్రారంభించి, విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్లో ఆత్మరక్షణ, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు ఇలాంటి రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. క్రీడాకారులు భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

భారత్‌లో సైలెంట్ కిల్లర్‌గా మారుతున్న మధుమేహం - కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ నవంబర్ 15 జన తెలంగాణ



ప్రపంచ మానవాళికి, ముఖ్యంగా భారతీయులకు మధుమేహ రుగ్మత నిశ్శబ్ద హంతకిగా మారుతున్న వేళ ప్రజలు దీని పట్ల అప్రమత్తంగా ఉంటూ జీవనశైలి మార్పులను చేసుకోవాలని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. భారత్‌లో దాదాపు 100 మిలియన్ల మధుమేహ ప్రజలు ఉండడం ఒక హెచ్చరికగా తీసుకోవాలని అన్నారు. ఈరోజు మన కరీంనగర్ పట్టణంలో లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జి నిర్వహించిన డయాలబెటిస్ ర్యాలీ ప్రారంభంలో మాట్లాడుతూ ప్రజలు శారీరక వ్యాయామంతో పాటు ఆహార నియమాలను పాటించాలని కోరారు. జిల్లా గవర్నర్ మోరె భద్రేశం మాట్లాడుతూ జిల్లా 320జి పరిధిలోని వందకు పైగా లయన్స్ క్లబ్బులు నవంబరు మాసంలో మధుమేహ పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమ సమన్వయకర్త లయన్ గుండోజు లక్ష్మయ్య నాయకత్వంలో తెలంగాణ కూడలిలో మేయర్ శ్రీనివాస్, లయన్ మోరె భద్రేశం జెండా ఊపి ప్రారంభించిన డయాబెటిస్ ర్యాలీలో పాల్గొన్న లయన్ సభ్యులు నినాదాలు చేస్తూ, ప్లెకార్డులను ధరించి నగర పౌరుల దృష్టిని ఆకర్షిస్తూ బస్ స్టాండ్ మీదుగా టవర్ సర్కిల్ వరకు చేరుకున్నారు. ఈ డయాబెటిస్ అవేర్నెస్ ర్యాలీలో పిడిజీ హెచ్ రాజిరెడ్డి, సీనియర్ లయన్స్ కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి, కరీంనగర్ లోని పరిసర ప్రాంతాలలో ఉన్న అన్ని లయన్స్ క్లబ్ ల సభ్యులు పి.ఎస్.టి లు, జడ్సీలు, ఆర్సిలు, పి ఆర్ సి లు పి జెడ్ సీలు పాల్గొని ప్రోగ్రాంను గ్రాండ్ సక్సెస్ గా నిర్వహించడంలో సహకరించినారు. టవర్ సర్కిల్ వద్ద గుమిగూడిన ప్రజలకు మధుమేహం పట్ల అవగాహన కల్పించారు.

నిరుద్యోగ యువత ప్రిపరేషన్‌కు అండగా కరెంట్ అఫైర్స్ స్టడీమెటీరియల్ -- కేటీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరణ

హైదరాబాద్ నవంబర్ 15 జన తెలంగాణ



వివిధ ప్రభుత్వ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అండగా నిలిచే లక్ష్యంతో రూపొందించిన కరెంట్ అఫైర్స్ స్టడీ మెటీరియల్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో నిరంతరం శ్రమిస్తున్న నిరుద్యోగ యువతకు నాణ్యమైన స్టడీ మెటీరియల్ అందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. పోటీ పరీక్షల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఈ కరెంట్ అఫైర్స్ మెటీరియల్ విద్యార్థుల ప్రిపరేషన్‌కు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఉద్యోగార్థులకు కేవలం మాటలతో భరోసా ఇవ్వడమే కాకుండా, వారి లక్ష్య సాధనకు అవసరమైన విద్యా వనరులను అందించే ప్రయత్నం చేస్తున్న రాకేష్ రెడ్డిని కేటీఆర్ అభినందించారు.నిరుద్యోగ యువత కష్టానికి తగిన ఫలితం దక్కాలని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగం సాధించి తమ కుటుంబాల ఆశయాలను నెరవేర్చుకోవాలని ఆకాంక్షించారు.

యువత విజయం మన లక్ష్యం... వారి భవిష్యత్తుకు అండగా నిలవడం మన బాధ్యత! అని అన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

తెలంగాణ సాగు నీటి ప్రాజెక్టులకు సహకరించండి...

తుమ్మిడిహెట్టి నిర్మాణంపై మహారాష్ట్రను ఒప్పించండి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2026కు ప్రధానమంత్రికి ఆహ్వానం

హైదరాబాద్ నవంబర్ 15 జన తెలంగాణ

తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల అనుమతులు, అంతర్రాష్ట్ర వివాదాల పరిష్కారానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టుల పనులు వేగవంతం చేశామని, భూ నిర్వాసితులకు పరిహారం వేగంగా అందజేస్తున్నామని ప్రధానమంత్రికి సీఎం తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి అధికారిక నివాసంలో ఆదివారం సమావేశం అయ్యారు. సమావేశంలో కేంద్ర క్రీడా, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవీయ, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.

ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును +152 మీటర్ల వద్ద నిర్మించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇటీవల మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో భేటీ అయిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మహారాష్ట్రలో ముంపునకు అవసరమైన పరిహారం ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తెలంగాణ సాగు నీటి అవసరాల దృష్ట్యా తుమ్మిడిహెట్టికి మహారాష్ట్రను ఒప్పించాలని ప్రధానమంత్రి మోదీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుతో తెలంగాణలోని వెనుకబడిన, గిరిజన ప్రాంతాల సాగు, తాగు నీటి అవసరాలకు గ్రావిటీ ద్వారా నీటిని వినియోగించుకునే అవకాశం కలుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి మోదీకి తెలియజేశారు.

డాక్టర్ ఎస్.జైపాల్‌రెడ్డి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం (పీఆర్ఎల్ఐఎస్), సీతమ్మ సాగర్ బహుళార్థసాధక ప్రాజెక్టు (ఎస్ఎస్ఎంపీ), డిండి ఎత్తిపోతల పథకం (డీఎల్ఐఎస్)లపై రాష్ట్ర ప్రభుత్వం భారీగా వ్యయం చేసినా పర్యావరణ, ఇతర చట్టబద్ధమైన అనుమతులు పెండింగ్‌లో ఉండటంతో తాగు నీటి ప్రయోజనాలు అందడం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పర్యావరణ అనుమతుల విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు సానుకూల తీర్పు ఇచ్చినందున ఏమాత్రం ఆలస్యం లేకుండా పర్యావరణ, ఇతర అనుమతులు ఇచ్చేలా చూడాలని పీఎం మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

సాస్కీ (శ్రీశైలస్వామివారి టశీతీ రాజువషిఱుశ్రీ శ్రీంంఱుఱిఅషవ్ శీశ్రీఱ్వం టశీతీ ఱ్ఞుజూశ్రీ ×అజవర్ఎవశ్) కింద తెలంగాణకు అదనంగా రూ.5,000 కోట్లు మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో 70 నుంచి 90 శాతం మేర పూర్తయిన ప్రాజెక్టులకు ఈ నిధులు వినియోగించుకుంటామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఈ నిధులు మంజూరు చేస్తే కొత్త ఆయకట్టుతో పాటు స్థిరీకరించిన ఆయకట్టుకు సాగు నీరు సరఫరా చేసేందుకు వీలవుతుందని తెలిపారు. ఫలితంగా రైతుల ఆదాయం, గ్రామీణ ఉపాధి అవకాశాలు, ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరుగుతుందన్నారు.

సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను ఇప్పటికే కేంద్ర జల సంఘానికి (సీడబ్ల్యూసీ) సమర్పించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఈ ప్రాజెక్టుతో ఛత్తీస్‌గఢ్ లో ముంపునకు గురయ్యే భూమి, గ్రామాల వివరాలను అంచనాకు పూర్తిస్థాయి నీటిమట్టం (ఎఫ్ఆర్ఎల్), బ్యాక్ వాటర్ స్థాయి గుర్తింపుతో కూడిన సమగ్ర సర్వేకు రూ.9.88 కోట్లు చెల్లించిన విషయాన్ని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ఛత్తీస్‌గఢ్‌కు భూ పరిహారం చెల్లించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ఆ రాష్ట్రం నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) త్వరగా జారీ అయ్యేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన (పీఎంకేఎస్‌వై) కింద ఇంటిగ్రేటెడ్ సమ్మక్క సాగర్ ప్రాజెక్టు-సీతారామ ఎత్తిపోతల పథకానికి రూ.5,183 కోట్లు, మోదికుంట వాగుకు రూ.392 కోట్లు, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.171 కోట్లు, చనాకా-కొరాటా బ్యారేజీకి రూ.103 కోట్లు మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

హైదరాబాద్‌లో డిసెంబరు నెలలో నిర్వహించనున్న 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్ - 2026' ప్రారంభ, ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. ఆహ్వాన పత్రికను సీఎంకు సీఎం అందజేసి, గేమ్స్ లోగో, మస్కట్‌ల గురించి వివరించారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో దేశవ్యాప్తంగా ఉన్న 7,000 మందికి పైగా అత్యుత్తమ యువ క్రీడాకారులు పాల్గొననున్నారని, భవిష్యత్తులో ఆసియా క్రీడలు, ఒలింపిక్స్ వంటి ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పోటీల్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించేందుకు వారికి ఇదొక చక్కని వేదిక కానుందని సీఎం ప్రధానమంత్రికి తెలియజేశారు. 2002లో జాతీయ క్రీడలు, 2007లో ప్రపంచ మిలిటరీ క్రీడలను విజయవంతంగా నిర్వహించిన చరిత్ర తెలంగాణకు ఉందని పీఎంకు సీఎం తెలిపారు.

'ఖేలో ఇండియా' లోగో, మస్కట్ ఆవిష్కరణ

తెలంగాణ వేదికగా వచ్చే డిసెంబరు 11 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్న 8వ 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్ - 2026' అధికారిక లోగో, మస్కట్‌లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ఆదివారం దిల్లీలో ఆవిష్కరించారు. కేంద్ర మంత్రి అధికారిక నివాసంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, క్రీడా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీబాలా దేవి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లా కేంద్రాల్లో గేమ్స్ నిర్వహణకు స్టేడియాలు సిద్ధం చేసినట్లు కేంద్ర మంత్రి మాండవీయకు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 27 క్రీడాంశాల్లో 7,000 మందికి పైగా క్రీడాకారులు తలపడనున్నారని తెలిపారు. మూడేళ్లలోనే రాష్ట్ర క్రీడా బడ్జెట్‌ను రూ.113 కోట్ల నుంచి రూ.465 కోట్లకు పెంచినట్లు సీఎం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

రాష్ట్రంలో ఇప్పటికే 61 మినీ స్టేడియాల నిర్మాణం పూర్తి కాగా, మరో 15 స్టేడియాల పనులు వివిధ దశల్లో ఉన్నాయని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

బిజెపి ఎస్టి మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు.

కరీంనగర్ నవంబర్ 15 జన తెలంగాణ



భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు రమావత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో భగవాన్ బిర్సా ముండా జయంతి, జాతీయ గౌరవ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, ఎస్టి మోర్చా నాయకులతో కలిసి బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల దోపిడీకి వ్యతిరేకంగా గిరిజనులను ఏకం చేసి, అటవీ హక్కులు, ఆదివాసీల ఆత్మగౌరవం కోసం భగవాన్ బిర్సా ముండా చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. గిరిజన సమాజం పట్ల ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం బిర్సా ముండా జయంతిని 'జనజాతీయ గౌరవ దివస్'గా ప్రకటించడం గిరిజనులకు దక్కిన గౌరవమని తెలిపారు.

గిరిజనుల సంక్షేమం, విద్య, ఆర్థిక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేలా ఎస్టీ మోర్చా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొట్టే మురళీకృష్ణ, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు గాజుల స్వప్న, కార్పొరేటర్లు బండ రమణ , వెస్ట్ జోన్ అధ్యక్షులు జాడి బాల్ రెడ్డి , ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు లావుడియా తిరుపతి నాయక్ కార్యదర్శి బానోత్ శివ నాయక్ సోషల్ మీడియా కోకన్వీనర్ మా లోతు దీక్షిత్ నాయక్ బిజెపి నాయకులు కార్యకర్తల తో పాటు జిల్లా ఎస్టీ మోర్చా పదాధికారులు, బిజెపి జిల్లా నాయకులు, కార్యకర్తలు గిరిజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డోర్నకల్ అభివృద్ధికి నాంది.. విద్యారంగంలో మరో సరికొత్త శకం!

రూ.200 కోట్ల భారీ వ్యయంతో అయ్యగారిపల్లిలో నిర్మితమవుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్

హైదరాబాద్ నవంబర్ 15 జన తెలంగాణ



కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామంలో సుమారు రూ.200 కోట్ల భారీ వ్యయంతో నూతనంగా నిర్మాణమవుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ గారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అన్ని రకాల ఆధునిక సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక పాఠశాల నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యా సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటోంది. ఈ పాఠశాల పూర్తయితే డోర్నకల్ నియోజకవర్గ విద్యారంగంలో గొప్ప మార్పుకు నాంది పలకనుంది.

విద్యతోనే సమాజ అభివృద్ధి.. నాణ్యమైన విద్యతోనే బంగారు భవిష్యత్తు.. డోర్నకల్ అభివృద్ధికి మరో సరికొత్త శకం!

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొల్లారంలో ఘనంగా ఛత్ పూజ వేడుకలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్

పటాన్చెరు నవంబర్ 15 జున తెలంగాణ



పటాన్‌చెరు నియోజకవర్గం: బొల్లారంలోని శ్రీ సూర్య భగవాన్ ఆలయంలో ఛత్ పూజ వేడుకలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రకృతికి ప్రతీకగా, సూర్య భగవానుడి శక్తికి ఆరాధనగా జరుపుకునే ఛత్ పూజ పండుగ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని ఆమె పేర్కొన్నారు.

సూర్య భగవానుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బొల్లారంలో ఘనంగా ఛత్ పూజ వేడుకలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్

పటాన్చెరు నవంబర్ 15 జున తెలంగాణ

పటాన్‌చెరు నియోజకవర్గం: బొల్లారంలోని శ్రీ సూర్య భగవాన్ ఆలయంలో ఛత్ పూజ వేడుకలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆమె సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రకృతికి ప్రతీకగా, సూర్య భగవానుడి శక్తికి ఆరాధనగా జరుపుకునే ఛత్ పూజ పండుగ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని ఆమె పేర్కొన్నారు.

సూర్య భగవానుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నాటు సారా పై ఉక్కు పాదం..



మహబూబాబాద్ తాండూర్ మండలాల్లో స్పెషల్ దాడులు.

17 టీములతో స్పెషల్ డ్రైవ్ చేపట్టిన ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ అవినాష్ మహంతి.

హైదరాబాద్ నవంబర్ 15 జన తెలంగాణ

శతకోటి ఉపాయాలకు అనంతకోటి మార్గాలు అంటారు. ఎక్సైజ్ టీములతో దాడులతో నాటుసారా తయారీకి నల్ల బెల్లాన్ని రాకుండా అరికట్టారు. బెల్లం లభించకపోవడంతో బెల్లానికి బదులు పంచదారను ఉపయోగిస్తున్నారని ఎక్సైజ్ టీములు పంచదారని కూడా కట్టడి చేశారు.

దీంతో ఏం చేయాలో తోచక తండావాసులు నాటుతాయారికి కొత్త మార్గాలను కనిపెట్టారు.

దుకాణాల్లో బెల్లం పంచదార కొనుగోలు చేస్తే ఎక్సైజ్ టీంలు పట్టుకుంటున్నారని భావించిన తండావాసులు నాటు సారా తయారీకి ఏకంగా ఆన్లైన్ లో కేకులు ఇతర పదార్థాలు వినియోగించే పంచదార లాంటి పదార్థమైన డ్రాయిస్ట్ పదార్థాన్ని తెప్పించి నాటు సారా తయారీకి ప్రారంభించారు.

ఈ విషయాన్ని కనిపెట్టిన ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ అవినాష్ మహంతి మహబూబాబాద్ తాండూర్ మండలాల్లో నాటు సారా పై దాడులు నిర్వహించడానికి హైదరాబాదులోని నాలుగు నాలుగు స్టేట్ టాస్క్ ఫోర్స్టీమ్లతోపాటు ఎన్ఫోర్స్మెంట్ టీములు డిటిఎఫ్ టీములు తో కలిపి స్థానిక గా ఉన్నటువంటి ఎక్సైజ్ టీంలు స్థానిక పోలీసులతో కలిపి 17 టీం లను రెండు రోజులపాటు 42 గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు. ఆన్లైన్లో తెప్పిస్తున్న డ్రాయిస్ట్ తో తయారు చేసిన ద్రావకాన్ని నాటసార తయారీ ప్రాంతాల్లో కాకుండా నిలువ చేయడానికి పంట పొలాలను పత్తి చేనులను మిరప చేనులలో దాపెట్టి కొద్ది కొద్దిగా నాటు సారాను తయారు చేసి అమ్మకాలు చేస్తున్న సమాచారాన్ని కూడా ఎక్సైజ్ పోలీసులు గుర్తించారు. పొలాల్లో పత్తి చేలలో మిరప చెల్లెలు దాపెట్టిన ద్రావకాన్ని కూడా నేలపాలు చేసి నిందితులను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. రెండు రోజుల్లో చేపట్టిన దాడుల్లో ఫలితాలు.. రెండు రోజులపాటు మహబూబాబాద్ తాండూరు మండలాల్లో 17 టీంలు 42 గ్రామాల్లో దాడులను నిర్వహించారు. ఈ దాడుల్లో 64 కేసులు నమోదు చేసి 36 మందిని అరెస్టు చేశారు. మరో 40 మందిని బైండోవర్ చేశారు. తయారైనటువంటి 217 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. నాటు సారా వినియోగించే పానకాన్ని 9,450 లీటర్ల ద్రావకాన్ని నేలపాలు చేశారు.

565 కేజీల బెల్లం 25 కేజీల ఆలమును ఆరు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

ప్రత్యేక పర్యవేక్షణ.. హెర్ఫోర్స్మెంట్ డైరెక్టర్ అవినాష్ మహంతి చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లోను డ్రైవ్ టీముల పర్యవేక్షణను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ జాయింట్ కమిషనర్ అంజన్ రావు వరంగల్ జిల్లా డిప్యూటీ కమిషనర్ దత్త రాజ్ గౌడ్,. అసిస్టెంట్ కమిషనర్ కే నవీన్ కుమార్ ఈఎస్ కరంచంద్ లు పర్యవేక్షించారు. నాటు సారాను అరికట్టడమే లక్ష్యం,.. అవినాష్ మహంతి, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్. మారుమూల ప్రాంతాల్లో అక్కడక్కడ తయారవుతున్నటువంటి నాటు సారాను పూర్తిస్థాయిలో అరికట్టడమే లక్ష్యంగా ఎక్సైజ్ శాఖ టీంలు ముందుకు సాగుతున్నాయి. స్పెషల్ డ్రైవ్ ద్వారా నాటు సారా తో పాటు కల్తీ కల్లుకు వినియోగించే పదార్థాలపై దాడులను ముమ్మరం చేస్తున్నాం. నాటు సారాను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా టీములు దాడులు నిర్వహిస్తున్నాయి.

ఫతేనగర్‌లో ఘనంగా ఛట్ పూజ వేడుకలు -- పాల్గొన్న బండి రమేష్



కూకట్పల్లి నవంబర్ 15 జన తెలంగాణ

ఫతేనగర్ డివిజన్‌లోని శివాలయం సమీపంలో బిహారీ సోదరులు నిర్వహించిన ఛట్ పూజ కార్యక్రమానికి లిటిపీసీ

సీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీ బండి రమేష్ గారులి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. ఛట్ పూజ అనేది ప్రకృతి ఆరాధనకు, సూర్య భగవానుడి పట్ల భక్తి విశ్వాసాలకు ప్రతీక అని పేర్కొన్నారు. మన దేశంలోని విభిన్న ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ తమ సంప్రదాయాలు, ఆచారాలను పాటిస్తూ పండుగలను జరుపుకోవడం భారతీయ సంస్కృతిలోని ప్రత్యేకత అని అన్నారు. అన్ని మతాలు, కులాలు, ప్రాంతాలకు చెందిన ప్రజలు సోదరభావంతో, ఐకమత్యంతో కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ ఛట్ పూజ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరి కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో క్రాంతి, సూరజ్ తివారి, లక్ష్మయ్య, ఇజాజ్, నరసింహ, శ్రవణ్, ఎల్. నర్సింగ్, కిరణ్, తమిళ్, రవి తదితరులు పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

మునుగోడు టైగర్ రాజగోపాల్ రెడ్డి ఒక్కడే ఒక సైన్యం

●వందలాది రాజకీయ బలగాలు ఎదురైనా ప్రజల కోసం ఒక్కడిగా పోరాడిన నాయకుడు

మునుగోడు నియోజకవర్గ ప్రజల కోసం తన రాజకీయ జీవితాన్ని తన శక్తిని తన సమయాన్ని అంకితం చేస్తూ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నాయకుడు మునుగోడు టైగర్ శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి అన్నారు.

ఒకవైపు అధికార బలం మరోవైపు ఒక్కడే రాజగోపాల్ రెడ్డి

మునుగోడు ఉప ఎన్నికల సమయంలో బీజేపీ అభ్యర్థిగా రాజగోపాల్ రెడ్డి గారు పోటీ చేసిన సందర్భాన్ని గుర్తు చేస్తూ అప్పటి అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు మంత్రులు నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం కూడా ఒకవైపు నిలిచిందని పేర్కొన్నారు.అయితే రాజగోపాల్ రెడ్డి గారు మాత్రం ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు వెనుకాడకుండా తనదైన శైలిలో ప్రజల మధ్య నిలబడి పోరాటం చేశారని తెలిపారు.

అధికార బలం ఒకవైపు.. ఆత్మవిశ్వాసం మరోవైపు

ఒకవైపు అధికార బలం మరోవైపు ఒక్కడి ఆత్మవిశ్వాసం.ఒకవైపు రాజకీయ అండదండలు మరోవైపు ప్రజలపై నమ్మకం. ఒకవైపు వందలాది మంది నాయకులు మరోవైపు రాజగోపాల్ రెడ్డి గారి పట్టుదల. ఈ పోరాటం మునుగోడు రాజకీయ చరిత్రలో ప్రత్యేక అధ్యాయంగా నిలిచిపోయిందని కత్తి రవీందర్ రెడ్డి అన్నారు.

ఎన్నికల్లో ఓటమి ప్రజల హృదయాల్లో మాత్రం విజయం

ఆ ఉప ఎన్నికలో ఎన్నికల ఫలితం ఎలా ఉన్నప్పటికీ.. వ్యక్తిగతంగా రాజగోపాల్ రెడ్డి గారు సాధించిన విజయం మాత్రం ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిందని అన్నారు. ఓటమిని ఒక ముగింపుగా కాకుండా మరింత బలమైన పోరాటానికి ఆరంభంగా తీసుకుని ప్రజల కోసం ముందుకు సాగిన నాయకుడిగా రాజగోపాల్ రెడ్డి గారు నిలిచారని పేర్కొన్నారు.నాయకుడి బలం పదవిలో కాదు ప్రజల నమ్మకంలో ఉంటుంది అనే విషయాన్ని ఆయన రాజకీయ ప్రయాణం నిరూపించిందన్నారు.

ఎమ్మెల్యేగా తనదైన ముద్ర అభివృద్ధిలో ప్రత్యేక గుర్తింపు

ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా మునుగోడు



నియోజకవర్గ అభివృద్ధికి రాజగోపాల్ రెడ్డి గారు తనదైన ముద్ర వేస్తున్నారని కత్తి రవీందర్ రెడ్డి అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకోవడం నుంచి వాటి పరిష్కారం కోసం అధికార యంత్రాంగంతో సమన్వయం చేయడం వరకు నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు.
ఎమ్మెల్యే అంటే ఇలా ఉండాలి అనే స్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేస్తూ రాష్ట్రంలోని ఇతర ప్రజాప్రతినిధులకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.

పదవి ఎమ్మెల్యే దైనా సేవ మాత్రం ముఖ్యమంత్రి స్థాయిలో

ప్రజల సమస్య తన గడప దాటితే అది తన సమస్యగా భావించడం రాజగోపాల్ రెడ్డి గారి ప్రత్యేకత అని కత్తి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం వైద్య సహాయం అవసరమైన వారికి తోడుగా ఉండటం కంటి పరీక్షలు వైద్య చికిత్సలు ఆసుపత్రి ఖర్చుల విషయంలో సహాయం అందించడం వంటి అనేక సేవా కార్యక్రమాలతో ప్రజలకు భరోసాగా నిలుస్తున్నారని తెలిపారు.

పేద విద్యార్థుల చదువుకు చేయూత కుటుంబాలకు అండ

ఆర్థిక పరిస్థితులు సహకరించక చదువుకు దూరమయ్యే పరిస్థితుల్లో ఉన్న విద్యార్థులకు విద్యా ఖర్చుల విషయంలో అండగా నిలుస్తూ పేద కుటుంబాల పిల్లల భవిష్యత్తుకు తోడ్పడుతున్నారని అన్నారు.ఆపదలో ఉన్నవారికి అండ కన్నీటిలో ఉన్నవారికి భరోసా చదువుకు చేయూత వైద్యానికి సహాయం పేద కుటుంబాలకు ధైర్యం ప్రజల గడప వద్దకు సమస్య వస్తే పరిష్కారం కోసం ముందుండే నాయకుడిగా రాజగోపాల్ రెడ్డి గారు ప్రజల మధ్య ప్రత్యేక గుర్తింపు పొందారని కత్తి రవీందర్ రెడ్డి అన్నారు.

కౌరవులు వందమంది ఉన్నా ప్రజల నమ్మకమే పాండవుల బలం

కౌరవులు వందమంది ఉన్నప్పటికీ ధర్మం వైపు నిలిచిన పాండవుల బలం వేరుగా ఉంటుందని అదే విధంగా రాజకీయాల్లో సంఖ్యాబలం కంటే ప్రజల నమ్మకం సేవా భావం ధైర్యం పట్టుదల ముఖ్యమని అన్నారు.
మునుగోడు ఉప ఎన్నికలో భారీ రాజకీయ బలగాలు ఎదురైనా ప్రజల కోసం ఒక్కడిగా నిలబడిన రాజగోపాల్ రెడ్డి గారి పోరాటం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.సంఖ్యాబలం కంటే ప్రజాబలం గొప్పది పదవి కంటే ప్రజాసేవ గొప్పది అని ఆయన రాజకీయ ప్రయాణం నిరూపిస్తోందన్నారు.
మునుగోడుకు రాజగోపాల్ రెడ్డి గారు ఒక దేవుడిచ్చిన వరం
మునుగోడు నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అండగా నిలుస్తున్న రాజగోపాల్ రెడ్డి గారు కేవలం ఒక ఎమ్మెల్యేగా కాకుండా. ఒక కుటుంబ పెద్దలా ఒక భరోసాగా ఒక సేవకుడిగా ప్రజల మధ్య నిలుస్తున్నారని కత్తి రవీందర్ రెడ్డి అన్నారు.
నాయకుడిని గెలిపించేది ఓటు అయితే నాయకుడిని ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలబెట్టేది సేవ అని పేర్కొన్నారు.ఆ సేవా భావంతోనే రాజగోపాల్ రెడ్డి గారు మునుగోడు ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు.

నాంపల్లి మండల ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారు

నాంపల్లి మండలంలోని ప్రతి గ్రామ ప్రజల సమస్యలను తన సమస్యగా భావించి ప్రజలకు అండగా నిలుస్తున్న మునుగోడు టైగర్ శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి నాంపల్లి మండల ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని కత్తి రవీందర్ రెడ్డి అన్నారు.

ప్రజలకు చేస్తున్న సేవలు మరింత విస్తరించాలని.. మునుగోడు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రాజగోపాల్ రెడ్డి గారికి ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటూ ఆయన సేవా ప్రయాణం విజయవంతంగా కొనసాగాలని నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ తరపున కత్తి రవీందర్ రెడ్డి ఆకాంక్షించారు.
ప్రజల కోసం పోరాడే నాయకుడికి ప్రజల గుండెల్లో ఎప్పటికీ ప్రత్యేక స్థానం ఉంటుంది అని
కత్తి రవీందర్ రెడ్డి అన్నారు

కృష్ణనగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మించాలని కాంగ్రెస్ అధ్యక్షురాలు శాంతి కోటేష్ గౌడ్‌కు వినతి

-25 ఏళ్లుగా రోడ్డు సౌకర్యం లేక కాలనీవాసుల అవస్థలు. సమస్య పరిష్కారానికి హామీ.



జవహర్ నగర్ డివిజన్ పరిధిలోని కృష్ణనగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మించాలని కోరుతూ కాలనీవాసులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శాంతి కోటేష్ గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ. గత 25 ఏళ్లుగా నివాసం ఉంటున్న తమ కాలనీలో సరైన రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. మట్టి రోడ్లపై ప్రయాణిస్తూ పలుమార్లు ప్రమాదాలకు గురవుతున్నామని, వర్షాకాలంలో బురద కారణంగా రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సీసీ రోడ్డు నిర్మించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు.
వినతిపత్రాన్ని స్వీకరించిన శాంతి కోటేష్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ.. సీసీ రోడ్డు సమస్య పరిష్కారానికి వెంటనే కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో కాలనీవాసులు ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మాట్లా వినయ్ కుమార్, శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్, సంపత్ యాదవ్, యాదగిరి గౌడ్, భరత్ కుమార్ గౌడ్, కృష్ణ యాదవ్, పద్మారావు, ఆంజనేయులు, నరేష్, రాజు, కృష్ణయ్య, రాము యాదవ్, శేఖర్, స్వామి, సుధీర్, ప్రకాష్, వెంకటేష్, మాధవి, మంజుల, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ యాదవ సంఘం సేవా ట్రస్ట్ సూర్యాపేట జిల్లా జనరల్ బాడీ సమావేశం



సూర్యాపేట జిల్లా జనరల్ బాడీ సమావేశంలో పేద విద్యార్థులకు 50 వేల రూపాయలు విరాళం ప్రకటించిన జక్కుల మల్లయ్య యాదవ్ హుజూర్నగర్ నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ కౌన్సిలర్ జక్కుల శంబయ మాజీ కౌన్సిలర్. డాక్టర్ రామ్మూర్తి గొల్ల మల్లయ్య యాదవ్ బడుగుల లింగయ్య జూ.నరసయ్య జక్కుల జై రామ్ జిల్లా నాయకులు గుట్టే రామయ్య ఎల్లావుల రాములు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జక్కుల శంబయ్య తదితరులు పాల్గొన్నారు

జీవితంలో సరైన దారి చూపించేవి పుస్తకాలే.

●పసునూరి రాజేంద్రప్రసాద్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి (డిపిఆర్ఓ)



మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ,59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఈరోజు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పసునూరి రాజేంద్ర ప్రసాద్ రిబ్బన్ కట్ చేసి పుస్తక ప్రదర్శన ప్రారంభించారు.
ఈ సందర్భంగా డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ స్పర్ధయ వర్ధతే విద్య, అని చిరిగిన చొక్కా అయినా వేసుకో కానీ ఒక మంచి పుస్తకాన్ని మాత్రం కొనుక్కోవాలనే మహానుభావుల మాటలను గుర్తు చేస్తూన్నారు, జీవితంలో సరైన దారి చూపించే పుస్తకాలు మాత్రమే అని అన్నారు. ప్రసార మాధ్యమాలు వేగవంతంగా సమాచారాన్ని క్షణకాలంలో అందిస్తున్నప్పటికీ, మానవుని మేధో వికాసానికి పుస్తకమే పునాది అని అంటూ, చిన్నతనం నుంచి పిల్లలలో పుస్తక పఠనం అలవాటు పెంపొందిస్తే వారు కేవలం పరీక్షలో మార్కులు సాధించే విద్యార్థులుగా కాకుండా ప్రశ్నించే, ఆలోచించే, సృజనాత్మకంగా స్పందించే పౌరులుగా ఎదుగుతారు అని అంటూ పుస్తక పఠన సంస్కృతి పెరిగితేనే విజ్ఞాన సమాజ నిర్మితమవుతుంది, విజ్ఞాన సమాజమే దేశాభివృద్ధికి నిజమైన పునాది కాబట్టి ప్రపంచాన్ని మార్చే శక్తి పుస్తకానికి మాత్రమే ఉంది, మంచి వ్యక్తిత్వం ,మంచి సమాజం పుస్తకాల ద్వారానే ఏర్పడుతుందని అన్నారు. కావున పుస్తక పఠనానికి గ్రంథాలయాలే పునాదులు అని అన్నారు,
ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్లు జి. విజేందర్,రుద్రారపు వీరేందర్, సిబ్బంది బొడ్డుపల్లి భూలక్ష్మి, బి. యాదమ్మ గ్రంథాలయ పాఠకులు హరిలాల్, ఆర్ సి. విజ్ఞాన్, అనూప్ సూరజ్, మౌనిక ,కవిత, సరిత పుస్తక ప్రియులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మోరపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

రైతులకు మద్దతు ధర అందించడమే లక్ష్యం -- పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రావు

జగిత్యాల రూరల్ మండలంలోని మోరపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రావు, గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్ ముఖ్య అతిథులుగా పాల్గొని కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.



ఈ సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగారాం, మాజీ ఎంపీటీసీ భూమారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు బొల్లె గంగారాం, గంగారెడ్డి, మల్లయ్య, గ్రామ నాయకులు మల్లారెడ్డి, రాజిరెడ్డి, దయాకర్ రావు, వెంకటేష్, రమేష్, భాస్కర్ రావు, పీఏసీఎస్ సీఈఓ వేణు, సిబ్బంది, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

టీడీపీ ఆదేశిస్తే పార్టీ తరఫున పోటీ.. లేదంటే స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి!

●ఒంటిమిట్ట సర్పంచ్ పదవికి పోటీ చేసేందుకు సిద్ధం

●గ్రామాభివృద్ధే ప్రధాన లక్ష్యం.. ప్రజలకు మెరుగైన సేవలందిస్తా

●టీడీపీ బలోపేతానికి గత కొన్నేళ్లుగా కృషి చేస్తున్నా

●ముస్లిం మైనారిటీ నాయకుడు డాక్టర్ ఎస్. జిలాని భాష స్పష్టీకరణ



:మండల కేంద్రమైన ఒంటిమిట్ట గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవికి పోటీ చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ముస్లిం మైనారిటీ నాయకుడు డాక్టర్ ఎస్. జిలాని భాష వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం తనకు అవకాశం కల్పించి, పార్టీ తరఫున పోటీ చేయాలని ఆదేశిస్తే టీడీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తానని, లేనిపక్షంలో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతానని ఆయన స్పష్టం చేశారు.
తన తండ్రి కీర్తిశేషులు డాక్టర్ గౌస్ పీర్ ఆర్ఎంపీ వైద్యుడిగా దశాబ్దాల పాటు ఒంటిమిట్ట మండల ప్రజలకు వైద్య సేవలందించి ప్రజల ఆదరాభిమానాలు పొందారని జిలాని భాష గుర్తుచేశారు. తండ్రి అడుగుజాడల్లోనే తాను కూడా గత కొన్నేళ్లుగా ఆర్ఎంపీ వైద్య సేవలు అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని తెలిపారు. ప్రజలతో తనకున్న అనుబంధం, వారి సమస్యలపై ఉన్న అవగాహనతో గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో సర్పంచ్ పదవికి పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు.
ఒంటిమిట్ట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా నిరంతర చర్యలు చేపట్టడం, వీధి దీపాల నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వడం, దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయించడం వంటి మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తన శక్తి వంచన లేకుండా పనిచేస్తానని హామీ ఇచ్చారు.
తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం గత కొన్నేళ్లుగా నిరంతరం కృషి చేస్తున్నానని, పార్టీ బలోపేతానికి తన వంతు సహకారం అందిస్తున్నానని జిలాని భాష తెలిపారు. భవిష్యత్తులోనూ పార్టీ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు. పార్టీ అధిష్టానం తన సేవలను గుర్తించి అవకాశం కల్పిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు.
సర్పంచ్‌గా పోటీ చేయాలన్న తన నిర్ణయానికి గ్రామ ప్రజల ఆశీస్సులు, ఆదరణ లభిస్తాయని ఆశిస్తున్నానని ఆయన అన్నారు. పదవిని ఆశించడం కంటే ప్రజలకు సేవ చేయడమే తనకు ముఖ్యమని, అవకాశం కల్పిస్తే ఒంటిమిట్ట సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని డాక్టర్ ఎస్. జిలాని భాష వెల్లడించారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

ఒంటిమిట్ట సర్పంచ్ బరిలోకి మోదుగుల కుటుంబం!

- మాజీ కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ , శ్రీ అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల అధినేత మోదుగుల పెంచలయ్య కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వారసత్వ ప్రవేశం!
- తండ్రి మోదుగుల రామయ్య రాజకీయ వారసత్వంతో మోదుగుల హరి నామినేషన్..
- మోదుగుల రామయ్య సేవలకు కొనసాగింపుగా అడుగు..



ఒంటిమిట్ట గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల వేళ మోదుగుల కుటుంబం రాజకీయ తెరపైకి రావడంతో గ్రామ రాజకీయాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి గ్రామ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు కలిగిన మోదుగుల కుటుంబం నుంచి దివంగత మోదుగుల రామయ్య కుమారుడు మోదుగుల హరి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఒంటిమిట్ట సర్పంచ్ ఎన్నికల బరిలో మోదుగుల కుటుంబం పేరు ప్రధానంగా చర్చకు వస్తోంది.

కాపు కార్పొరేషన్ మాజీ రాష్ట్ర డైరెక్టర్‌గా పెంచలయ్య సేవలు!

మోదుగుల కుటుంబానికి చెందిన కీలక వ్యక్తి మోదుగుల పెంచలయ్య. శ్రీ అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల అధినేతగా విద్యారంగంలో బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన, కాపు కార్పొరేషన్ మాజీ రాష్ట్ర డైరెక్టర్‌గా కూడా పనిచేశారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడిగా రాజకీయ రంగంలో తనదైన గుర్తింపు పొందారు. విద్యారంగం, రాజకీయ రంగాల్లో బాధ్యతలు నిర్వహించిన పెంచలయ్యకు ఒంటిమిట్ట ప్రాంతంతో పాటు పార్టీ వర్గాల్లోనూ ప్రత్యేక పరిచయం ఉంది.

దివంగత మోదుగుల రామయ్యకు సోదరుడైన పెంచలయ్య ఒకవైపు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన రామయ్య మరోవైపు.. ఇలా రాజకీయ, సామాజిక నేపథ్యం కలిగిన కుటుంబం నుంచి ఇప్పుడు మోదుగుల హరి సర్పంచ్ ఎన్నికల బరిలో నిలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

టీడీపీ ఆవిర్భావం నుంచి రామయ్య రాజకీయ ప్రస్థానం!

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీతో అనుబంధం కొనసాగిస్తూ ఒంటిమిట్ట గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా దివంగత మోదుగుల రామయ్య బాధ్యతలు నిర్వహించారు. పార్టీ కష్టకాలంలోనూ కార్యకర్తగా, నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించారు. గ్రామంలో పార్టీ పటిష్టతకు కృషి



చేస్తూ తెలుగుదేశం పార్టీతో విడదీయలేని అనుబంధాన్ని ఏర్పరచుకున్నారు. ఆయన రాజకీయ నేపథ్యం, పార్టీ పట్ల ఉన్న నిబద్ధత మోదుగుల కుటుంబానికి గ్రామ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి.

కుటుంబ రాజకీయ నేపథ్యంతో హరి నామినేషన్!

తండ్రి మోదుగుల రామయ్య రాజకీయ వారసత్వం, కుటుంబ పెద్ద మోదుగుల పెంచలయ్యకు ఉన్న రాజకీయ, విద్యారంగ అనుభవాల నేపథ్యంలో మోదుగుల హరి నామినేషన్ దాఖలు చేయడం ఒంటిమిట్టలో చర్చనీయాంశమైంది. కుటుంబానికి ఉన్న రాజకీయ నేపథ్యాన్ని కొనసాగిస్తూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీకి దిగడం ద్వారా మోదుగుల కుటుంబం మరోసారి గ్రామ రాజకీయాల్లో తన ఉనికిని చాటుతోంది.

ఇప్పటికే వివిధ రాజకీయ కుటుంబాలు, నాయకులు సర్పంచ్ ఎన్నికలపై దృష్టి సారించిన తరుణంలో మోదుగుల కుటుంబం నుంచి హరి నామినేషన్ వేయడం ఎన్నికల పోటీకి మరింత ఆసక్తిని జోడించింది. గతంలో గ్రామ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన కుటుంబం నుంచి ప్రస్తుత ఎన్నికల్లో అభ్యర్థి రంగంలోకి దిగడంతో ఒంటిమిట్ట రాజకీయ వర్గాల్లో ఈ అంశంపై చర్చ సాగుతోంది.

తండ్రి రాజకీయ ప్రస్థానం.. కుటుంబ పెద్ద పెంచలయ్య అనుభవం.. వీటి నేపథ్యంలో సర్పంచ్ ఎన్నికల బరిలోకి దిగిన మోదుగుల హరి అభ్యర్థిత్వం ఒంటిమిట్ట గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఒంటిమిట్ట సర్పంచ్ అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ తరఫున మేకపాటి నందకిషోర్ రెడ్డి

- ప్రజా సేవే లక్ష్యంగా ఎన్నికల బరిలోకి.
- ఒంటిమిట్టను అభివృద్ధి పథంలో నడిపిస్తా.
- తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత..



మండల కేంద్రమైన ఒంటిమిట్టలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైన నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా ఆ పార్టీ సీనియర్ నాయకుడు మేకపాటి నందకిషోర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారు. పార్టీ ఆదేశాల మేరకు ఎన్నికల బరిలో నిలవనున్న ఆయన ఒంటిమిట్ట గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఒంటిమిట్ట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానన్నారు. అదేవిధంగా పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచడంతో పాటు మురుగునీటి కాలువల పరిశుభ్రత, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.గ్రామంలోని ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్ పదవి లేకపోయినా ఇప్పటివరకు ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్నానని, అనేక సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందించానని నందకిషోర్ రెడ్డి తెలిపారు.ప్రజాప్రతినిధిగా అవకాశం కల్పిస్తే మరింత బాధ్యతతో పనిచేస్తూ ఒంటిమిట్టతో పాటు పెద్దకొత్తపల్లి, చించుగారిపల్లి ప్రాంతాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పన, పరిశుభ్రమైన వాతావరణం, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడం తన ప్రాధాన్యతలని వివరించారు.ప్రజల ఆశీస్సులు, ఆదరణ తనకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ, రాబోయే స్థానిక ఎన్నికల్లో పెద్దకొత్తపల్లి, చించుగారిపల్లి, ఒంటిమిట్ట గ్రామాల ప్రజలు తనకు తమ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మేకపాటి నందకిషోర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

"జేసీ హామీలు అమలు చేయాలి.. పంచరాయి భూబాధితులకు పట్టాలివ్వాలి"

- 439 పంచరాయి భూముల సమస్యను పరిష్కరించాలి..



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 439 పంచరాయి భూముల సమస్యను పరిష్కరించి, బాధితులకు న్యాయం చేయాలని భూబాధితులు డిమాండ్ చేశారు. ఆదివారం దండేపల్లి గ్రామంలో నేతకాని వాస్తవ్యులకు చెందిన భూబాధితులు సమావేశమై, గతంలో అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.ఈ నెల 4న హనుమకొండ జిల్లా జాయింట్ కలెక్టర్, ఎల్కతుర్తి తహసీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించిన భూభారతి సమావేశంలో పట్టా పుస్తకాలు ఉండి భూమి చూపని వారికి భూమి చూపిస్తామని, ప్రస్తుతం భూములు సాగు చేసుకుంటున్న వారికి, భూమి ఉన్నవారికి, అలాగే భూమిలేని అర్హులకు దరఖాస్తు చేసుకుంటే పట్టాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.అధికారులు ఇచ్చిన హామీల మేరకు బాధితుల వివరాలను భూభారతి రిక్కార్డుల్లో నమోదు చేసి, అర్హులందరికీ పట్టాలు అందించాలని కోరారు. జాయింట్ కలెక్టర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో కామెర లక్ష్మణ్, రేణుకుంట్ల సాంబయ్య, అక్కివెల్లి సమ్మయ్య, కామెర గాలిబ్, అక్కవెల్లి విజయ, బండారి శోభ, కామెర రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్ టోల్‌గేట్ వద్ద పోలీసుల వాహన తనిఖీలు

- హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు చలాన్లు



కడ్తాల్ టోల్‌గేట్ సమీపంలో ఆదివారం సాయంత్రం 4 గంటల సమయంలో పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. సీఐ సైదిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ తనిఖీల్లో ద్విచక్ర వాహనదారుల హెల్మెట్ వినియోగం, వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారికి ట్రాఫిక్ నిబంధనల ప్రకారం చలాన్లు విధించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రహదారి భద్రతా నిబంధనలు పాటించాలని పోలీసులు సూచించారు.

రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనదారుల భద్రతే లక్ష్యంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని కోరారు.

చదువుతోపాటు నైపుణ్యాలు అవసరం - కాంతారావు మాస్టార్

ద్వారకాతిరుమల శాఖా గ్రంథాలయంలో ఆదివారం జరిగిన గ్రంథాలయ వారోత్సవ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల్లోని వివిధ పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతగా వ్యవహరించిన కాంతారావు మాస్టార్ మాట్లాడుతూ.. చదువుతో పాటు వివిధ రకాల నైపుణ్యాలను కూడా నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం మధ్యాహ్నం ద్వారకా తిరుమల గ్రామ పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. పాఠకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శ్రీవల్లి, గ్రంథాలయ అధికారి ఎం.సి.హెచ్.రామకృష్ణ, లైబ్రరీ హెల్పర్ బట్టు మణి, తిమ్మాపురం సచివాలయ వెల్ఫేర్ ఆఫీసర్ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



సోమనాథేశ్వర ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే పాయం.



పినపాక మండలం, గొట్టెల గ్రామ సమీపంలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ ఉమాసమేత సోమనాథేశ్వర స్వామి దేవస్థాన నూతన ఆలయ నిర్మాణానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భూమిపూజ నిర్వహించారు. ఆలయ నిర్మాణ పనులకు శాస్త్రోక్తంగా శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అర్చకులు పాయం సోమయ్య ఆధ్వర్యంలో వేద పండితులు ప్రత్యేక పూజలు, మంత్రోచ్చారణలతో భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణం త్వరగా పూర్తయి భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు. ఆలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఆధ్యాత్మిక చింతనతో పాటు సమాజంలో ఐక్యతాభావాన్ని పెంపొందించడంలో దేవాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.నూతన ఆలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించడంతో గ్రామస్తులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు, మండల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

- పినపాకలో 541 మందికి చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ.





అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. పినపాక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని 541 మంది లబ్ధిదారులకు చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితర అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ నెల 19వ తేదీన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో పెన్షన్ సొమ్ము జమ కానుందని ఎమ్మెల్యే వెల్లడించారు.రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి వంటి పథకాలతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంక్షేమ పథకాల పేరుతో మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని లబ్ధిదారులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సంకీర్త్, ఎంపీవో వెంకటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం డీసీసీ ఉపాధ్యక్షుడు గొడిశాల రామనాథం, జిల్లా అర్గనైజింగ్ సెక్రటరీ బోడా రమేష్, బూర్గంపాహాడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోలెం కల్యాణి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పేరం వెంకటేశ్వర్లు, దిశా కమిటీ జిల్లా అధ్యక్షులు మద్దెల సమ్మయ్య, ఉప సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షులు అచ్చ నవీన్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: సర్పంచ్ సనప అనిత.



సీతారాంపురం గ్రామ పంచాయతీ పరిధిలోని 10 మంది వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు నూతనంగా మంజూరైన 'చేయూత' పింఛన్ మంజూరు పత్రాలను అందించినట్లు సర్పంచ్ సనప అనిత తెలిపారు.

?ఆదివారం పినపాక ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారని ఆమె పేర్కొన్నారు.

?ఈ సందర్భంగా సర్పంచ్ సనప అనిత మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రజా ప్రభుత్వం పేదలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందని కొనియాడారు. సీతారాంపురం పంచాయతీలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందించడమే తమ ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
సోమవారం నవంబర్ 16, 2026

కనుల పండువగా శ్రీ అష్ట మహానాగుల శ్రీ అనంతకృష్ణ స్వామి విగ్రహాల ప్రతిష్ట...

డోకిపర్రు శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ఆలయ ప్రారంభోత్సవాలు...





మండలంలోని డోకిపర్రు భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థాన సన్నిధిలో మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ప్రపంచంలోనే మరెక్కడా లేని విధంగా అష్ట మహానాగులు శ్రీ అనంతకృష్ణ స్వామి వారు ఏక మండపం'లో కొలువైన ఆలయాన్ని నిర్మించారు. ఆదివారం నూతన బింబ, ఆలయ, మంటప, గోపుర విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేకం, ఉత్తరాషాఢ నక్షత్రం ధనుర్లగ్నం నందు ఈ ప్రతిష్ట చేశారు. మహా చరిత్ర కలిగిన ఈ ఏక మండపంలో పరివేష్టిత వైభవం ప్రపంచంలోనే మరెక్కడా లేని విధంగా శ్రీ అష్ట మహానాగుల శ్రీ అనంతకృష్ణ స్వామి వారితో పాటు 'ఏక మండపంలో కొలువై ఉండటం ఇక్కడికి విచ్చేసే భక్తులందరి పూర్వజన్మ సుకృతమనే చెప్పాలి. అష్ట మహానాగులు దేవాదిదేవుని చుట్టూ అత్యంత భక్తితో 'పరివేష్టితమై (చుట్టుముట్టి) ఈ మహా మండపంలో కొలువుదీరడం ఒక అపూర్వ ఘట్టమే. ప్రతిష్ట అనంతరం విష్వక్సేనారాధన. విశేష హోమాలు, మహా పూర్ణాహుతిని చేపట్టారు. శ్రీ రుక్మిణీ సమేత శ్రీ నవనీత కృష్ణస్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవాలను భూ సమేత శ్రీ వేంకటేశ్వర దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త పురిటిపాటి సుధారెడ్డి, మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (మెయిల్) సీఈఓ పురిటిపాటి వేంకట సుబ్బారెడ్డి, సుమలత దంపతులు, ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి విజయ భాస్కరమ్మ దంపతులు, పేకేటి వెంకటలక్ష్మి, పి ప్రసన్న, పామిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదాలను స్వీకరించారు. భక్తుల ప్రత్యక్ష భాగస్వామ్యంతో సుదర్శన హోమాన్ని నిర్వహించారు. భక్తులు హోమంలో పాల్గొని స్వయంగా పూజలు నిర్వహించుకునే అవకాశం నిర్వాహకులు కల్పించారు. పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని డోకిపర్రు మహాక్షేత్రంలో కార్తీక అన్న ప్రసాద సమారాధన నిర్వహిస్తున్నారు. ఈ ఆలయాన్ని సందర్శించే భక్తులకు మధ్యాహ్నం పూట అన్న ప్రసాదాన్ని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు అందిస్తున్నారు. కార్తీక మాసం పూర్తయ్యే వరకు ఈ అన్న ప్రసాద వితరణ కొనసాగుతుంది.

ఈ మహా క్షేత్రంలో అష్టనాగుల శ్రీ అనంత కృష్ణ స్వామి వారి ప్రతిష్టలో ఆదిశేషుడు, వాసుకి, పద్మ నాగుడు, మహాపద్మ నాగుడు, తక్షకుడు కులికుడు, కర్కోటక నాగుడు, శంఖపాలుడు విగ్రహాలు ఉన్నాయి. ఈ ఉత్సవాలను తిలకించేందుకు విచ్చేసే భక్తులకు శ్రీ వేంకటేశ్వరుని ఆలయం, వెయ్యి కాళ్ల మండపం, శంఖు, చక్రాలు, కోనేరు 24రకాల శ్రీ లక్ష్మీదేవి అమ్మవార్ల అవతారాలు, 24రకాల శ్రీ మహావిష్ణు అవతారాల విగ్రహాలతో పాటు అద్దాల మండపం ఒకటేమి కలియుగ అభినవ వైకుంఠాన్ని తలపిస్తున్నాయి. ముఖ్యంగా ఈ ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీ వేంకటేశ్వరుని సన్నిధితో పాటు వేయి కాళ్ళ మండపం, అనంతకృష్ణ స్వామి దేవాలయం, రంగు రంగుల విద్యుత్ దీపాల అలంకరణ మధ్య శోభాయ మానంగా భక్తులను ఆకట్టుకుంటున్నాయి.

ఒంటిమిట్ట సర్పంచ్ అభ్యర్థిగా మాడ జయరామయ్య

- జనసేన పార్టీ తరపున బరిలోకి.. కూటమి అభ్యర్థులను గెలిపించాలి: అతికారి కృష్ణ



ఒంటిమిట్ట, పెద్దపేరూరు, నడింపల్లి గ్రామపంచాయతీలను జనసేన పార్టీకి కేటాయించినట్లు రాజంపేట పార్లమెంటు జనసేన సమన్వయకర్త అతికారి కృష్ణ వెల్లడించారు. ఇందులో భాగంగా ఒంటిమిట్ట గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మాడ జయరామయ్యను జనసేన పార్టీ తరఫున ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆదివారం ఒంటిమిట్టలోని హరిత హోటల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి పార్టీల మధ్య జరిగిన చర్చల అనంతరం ఆయా గ్రామపంచాయతీలను జనసేన పార్టీకి కేటాయించినట్లు పేర్కొన్నారు. ఒంటిమిట్ట సర్పంచ్ అభ్యర్థిగా మాడ జయరామయ్యను బరిలో నిలుపుతున్నట్లు ప్రకటించారు.

కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీ నిర్ణయానికి అనుగుణంగా అందరూ ముందుకు సాగాలని కోరారు. కూటమి బలపరిచిన అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఒంటిమిట్ట గ్రామపంచాయతీలో జనసేన పార్టీ అభ్యర్థి మాడ జయరామయ్యకు ప్రజల మద్దతు లభించేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అతికారి కృష్ణ కోరారు. కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు అందరూ ఐక్యంగా పనిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాచగుడిపల్లి సర్పంచ్ బరిలో నల్గొండ లక్ష్మీదేవి

- గతంలో ఎంపీపీగా సేవలు.. ప్రజాసేవే లక్ష్యంగా ఎన్నికల బరిలోకి



రాచగుడిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నల్గొండ లక్ష్మీదేవి ఎన్నికల బరిలో నిలిచారు. ఈ మేరకు పెన్న పేరూరు సచివాలయంలో ఆదివారం నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. గతంలో ఎంపీపీగా పనిచేసిన అనుభవం ఆమెకు ఉండటంతో గ్రామ ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ప్రజా సమస్యలపై అవగాహన, పరిపాలనలో అనుభవంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలనే లక్ష్యంతో ఆమె సర్పంచ్ ఎన్నికల్లో పోటీకి సిద్ధమయ్యారు. గతంలో ఎంపీపీగా పనిచేసిన సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ తనదైన గుర్తింపు తెచ్చుకున్నారు. ఆమె భర్త నల్గొండ వెంకట సుబ్బారెడ్డి సైతం ప్రజాసేవలో ముందుంటున్నారు. పేదలకు ఆపన్నహస్తం అందిస్తూ, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ అందరితో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో లక్ష్మీదేవి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం రాచగుడిపల్లిలో చర్చనీయాంశంగా మారింది. గత పాలనా అనుభవం, కుటుంబం అందిస్తున్న సామాజిక సేవ గ్రామాభివృద్ధికి దోహదపడతాయని వారి మద్దతుదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

జాతీయ రహదారిపై నరకం..

టోల్‌గేట్ బ్రిడ్జిపై గుట్టలుగా చెత్తాచెదారం! దుర్వాసనతో అల్లాడుతున్న పాదాచారులు, వాహనదారులు కిలోమీటరు మేర విస్తరించిన వ్యర్థాలు.. పట్టించుకోని అధికారులు టోల్ వసూళ్లపై ఉన్న శ్రద్ధ.. పరిశుభ్రతపై ఏది? స్థానికుల ఆగ్రహం





జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులకు, పాదాచారులకు నరకప్రాయంగా మారింది. పాల్వాయి గేట్ సమీపంలోని టోల్‌గేట్ బ్రిడ్జి (పాల్వాయి గేటు వంతెన) పరిసర ప్రాంతాలు ప్రస్తుతం ఒక భారీ డంపింగ్ యార్డ్ ను తలపిస్తున్నాయి. వంతెనపై ఎటు చూసినా కుప్పలు కుప్పలుగా పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాల వల్ల తీవ్రమైన దుర్వాసన వెలువడుతోంది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించాలంటేనే ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

గాలికి కొట్టుకొస్తున్న వ్యర్థాలు.. ప్రమాదకరంగా ప్రయాణం వంతెన పై పేరుకుపోయిన చెత్తాచెదారం బలమైన గాలుల కారణంగా రహదారికి ఇరువైపులా దాదాపు ఒక కిలోమీటరు మేర విస్తరిస్తున్నాయి. ప్లాస్టిక్ కవర్లు, కాగితాలు, ఇతర వ్యర్థాలు గాలికి ఎగిరి వాహనదారుల ముఖాలపై పడుతుండటంతో ద్విచక్ర వాహనదారులు నియంత్రణ కోల్పోయి ప్రమాదాల బారిన పడుతున్నారు.

డబ్బులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ.. నిర్వహణలో మాత్రం శూన్యం.

"జాతీయ రహదారిపై టోల్‌గేట్లు ఏర్పాటు చేసి వందల రూపాయల్లో ఫీజులు వసూలు చేయడంలో చూపిస్తున్న శ్రద్ధ, రోడ్ల నిర్వహణ మరియు పరిశుభ్రతపై చూపించడం లేదు" అని స్థానిక ప్రజలు, ప్రయాణికులు తీవ్రంగా మండిపడుతున్నారు. టోల్ వసూలు చేస్తున్న సంస్థలు రహదారి భద్రత, పరిశుభ్రత బాధ్యతలను పూర్తిగా గాలికి వదిలేశాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తక్షణమే స్పందించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మార్గంలో నిత్యం వేలాది మంది ప్రయాణిస్తుంటారు. కాలినడకన వెళ్లే పాదాచారులు ఈ దుర్వాసన భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం కూడా పొంచి ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జాతీయ రహదారి అధికారులు, స్థానిక యంత్రాంగం తక్షణమే స్పందించి, యుద్ధ ప్రాతిపదికన వంతెనపై ఉన్న చెత్తను తొలగించాలని, భవిష్యత్తులో ఇక్కడ వ్యర్థాలు వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అక్కడి స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

నిర్భయంగా నామినేషన్లు దాఖలు చేయాలి

-- ప్రజాస్వామ్యంలో పోటీ చేసే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది: బాలిశెట్టి హరిప్రసాద్



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నిర్భయంగా పోటీ చేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ పిలుపునిచ్చారు. ఒంటిమిట్ట మండల పరిధిలోని పెన్న పేరూరు సచివాలయం వద్ద జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఎన్నికల్లో పోటీ చేయడం ప్రతి ఒక్కరికీ రాజ్యాంగబద్ధమైన హక్కు అని పేర్కొన్నారు. అభ్యర్థులు ఎలాంటి ఒత్తిళ్లకు, భయాలకు లోనుకాకుండా తమ నామినేషన్లు దాఖలు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరగాలని ఆకాంక్షించారు. అనంతరం నామినేషన్ల కేంద్రం వద్ద పరిస్థితులను పరిశీలించారు. అభ్యర్థులు, నాయకులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట టీడీపీ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి తుమ్మలకుంట ఈశ్వరయ్య, టీడీపీ నాయకుడు నల్లగొండ వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ అభ్యర్థినిగా మామిడిశెట్టి వరలక్ష్మి నామినేషన్ దాఖలు

కూటమి బలపరిచిన అభ్యర్థినిగా భరిలోకి





మొగల్తూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వాతావరణం రోజురోజుకూ వేడెక్కుతోంది. కూటమి తరఫున సర్పంచ్ అభ్యర్థిగా ఖరారైన మామిడిశెట్టి వరలక్ష్మి సత్యనారాయణ గురువారం తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. మొగల్తూరు పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రానికి చేరుకున్న ఆమె రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఇటీవల కూటమి నాయకత్వం సర్పంచ్ అభ్యర్థిగా మామిడిశెట్టి వరలక్ష్మి పేరును ఖరారు చేయడంతో గ్రామ రాజకీయాల్లో ఆసక్తికర చర్చలు ప్రారంభమయ్యాయి. తాజాగా ఆమె నామినేషన్ దాఖలు చేయడంతో ఎన్నికల బరిలో కూటమి అభ్యర్థిత్వం అధికారికంగా ముందడుగు వేసినట్లయింది. మొగల్తూరు గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ ఎన్నికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, తాగునీరు, డ్రైనేజీ సమస్యలు వంటి స్థానిక అంశాలు ఎన్నికల్లో చర్చనీయాంశంగా మారనున్నాయి. నామినేషన్ దాఖలుతో మొగల్తూరులో పంచాయతీ ఎన్నికల సందడి మరింత పెరిగింది. రానున్న రోజుల్లో అభ్యర్థుల ప్రచారం, రాజకీయ సమీకరణాలు, ఓటర్ల మద్దతు కూడగట్టే ప్రయత్నాలతో గ్రామంలో ఎన్నికల వాతావరణం మరింత ఆసక్తికరంగా మారనుంది.

కొత్త మాధవరం సర్పంచ్ అభ్యర్థిగా పాలెం రామసుబ్బారెడ్డి నామినేషన్

- టీడీపీ మద్దతుతో బరిలోకి.. చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో అభ్యర్థిత్వం



కొత్త మాధవరం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పాలెం రామసుబ్బారెడ్డి ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు. ఒంటిమిట్ట గ్రామ సచివాలయంలో ఆయన నామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఆయన ఎన్నికల బరిలో నిలిచారు.రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో పాలెం రామసుబ్బారెడ్డిని సర్పంచ్ అభ్యర్థిగా ఎంపిక చేశారు. పార్టీ నాయకత్వం ఆయన అభ్యర్థిత్వానికి మద్దతు ప్రకటించింది. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రజల ముందుకు వెళ్లేందుకు ఆయన సిద్ధమయ్యారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలనే సంకల్పంతో నామినేషన్ దాఖలు చేశారు. టీడీపీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల సహకారంతో ఎన్నికల్లో విజయం సాధించి అభివృద్ధికి కృషి చేయాలనే ఆకాంక్షతో ఉన్నారు. పాలెం రామసుబ్బారెడ్డి అభ్యర్థిత్వంతో కొత్త మాధవరం గ్రామంలో ఎన్నికల సందడి నెలకొంది.

ప్రశాంత వాతావరణంలో నామినేషన్లు వేసుకోవాలి

-- అభ్యర్థులు నిర్భయంగా నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చు -- ప్రతి కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు-- డీఎస్పీ వెంకటరామయ్య





గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో, ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలని డీఎస్పీ వెంకటరామయ్య సూచించారు. ఒంటిమిట్టలోని నామినేషన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అక్కడ భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉందన్నారు. నామినేషన్ ప్రక్రియలో ఎవరైనా ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద కనీసం ఒక ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించినట్లు వెల్లడించారు. నామినేషన్ కేంద్రాల వద్ద గట్టి పోలీసు నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఎన్నికల విధుల్లో పోలీసులు అప్రమత్తంగా ఉంటారని తెలిపారు. అభ్యర్థులు, రాజకీయ నాయకులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ సంయమనం పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు సహకరించాలని డీఎస్పీ వెంకటరామయ్య కోరారు. ఒంటిమిట్ట ఎస్సై శ్రీనివాసులు ఏఎస్ఐ శంకర్ నాయక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

మాచర్ల పట్టణం లో రెండవ రోజు జరిగిన 59 లో గ్రంథాలయ వారోత్సవాలు



59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని శాఖా గ్రంథాలయము నందు పుస్తక పఠనంతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని మాచర్ల శాఖా గ్రంథాలయ ఇంచార్జి అధికారిణి మాచర్ల మెర్సి అన్నారు. పుస్తక ప్రదర్శన ఏర్పాటు మరియు విద్యార్థినీ, విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి. శ్రీనివాసరావు పాల్గొనడం జరిగినది.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
సోమవారం నవంబర్ 16, 2026

తెలంగాణా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా "మణిమ" సినిమా ప్రారంభం

జన తెలంగాణ సినిమా

శ్రీ ఫిల్మ్స్ ఇ ప్రొడక్షన్స్ పతాకంపై "మణిమ" సినిమా పూజా కార్యక్రమాలతో ఆదివారం ఉదయం అన్నపూర్ణ స్టూడియోలో ప్రారంభం అయింది. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నవీన్ నలమాస దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను అమరేష్ చంద్ర సారంగి నిర్మిస్తున్నారు. ఇందులో పృథ్వీ సాయి దండమూడి, జీషు సేన్ గుప్తా, కబీర్ దుహన్ సింగ్, బాబీ మిశ్రా నటిస్తున్నారు.

ఈ సినిమా తారాగణంపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క క్లాప్ కొట్టారు. దర్శకుడు భీమనేని శ్రీనివాస్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. తొలి షాట్ కి ప్రముఖ గాయకుడు వందేమాతరం శ్రీనివాస్ దర్శకత్వం వహించారు. స్క్రిప్ట్ సినిమా నిర్మాత అమరేష్ చంద్ర సారంగి చిత్ర దర్శకుడికి అందించారు.

చిత్ర దర్శకుడు నవీన్ నలమాస మాట్లాడుతూ... ఈ సినిమా మైథాలజికల్ యాక్షన్ థ్రిల్లర్ బేస్ తో పూరీ జగన్నాథ్ స్వామి నేపథ్యంలో తెరకెక్కిస్తున్నాం. ఈ చిత్రం రామోజీ ఫిలిం సిటీలో ఈనెల 16 నుంచి తొలి షెడ్యూల్ ప్రారంభం అవుతుంది. ఇక్కడ రెండు షెడ్యూలు, ఒరిస్సా ఒకటి చేసి... వచ్చే ఏడాది జూలైలో జరిగే పూరీ జగన్నాథ్ రథయాత్ర సమయానికి సినిమాను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. 30 శాతం ఎఖీశ ఉంటుందని తెలిపారు.

నిర్మాత అమరేష్ చంద్ర సారంగి మాట్లాడుతూ... నాకు ఇది తొలి సినిమా. నేను ఒరియాలో ఒక సినిమా నిర్మించాను. ఇప్పుడు తెలుగులో కూడా ఈ సినిమాతో నిర్మాతగా పరిచయం అవుతున్నా. మీ అందరి సపోర్ట్ కావాలి. నేను పూరీ జగన్నాథ్ స్వామి వారికి భక్తుణ్ణి. అందుకే సెంటిమెంట్ తో నా తొలి సినిమా ఆయన మీదే తీసి తెలుగు ఇండస్ట్రీలో అడుగు పెట్టాలనుకుంటున్నా. ఈ సినిమాను తెలుగు, హిందీ, ఒరియా, బెంగాలీ భాషల్లో రిలీజ్ చేస్తున్నాం.

సినిమాటోగ్రాఫర్ జగదీష్ చీకటి మాట్లాడుతూ... ఈ చిత్రాన్ని హై టెక్నికల్ వ్యాల్యూస్ తో గ్రాండ్ విజువల్స్ తో తెరకెక్కిస్తున్నాం. నిర్మాత ఎక్కడా రాజీపడకుండా చాలా గ్రాండియర్ గా తీయడానికి ప్లాన్ చేసినందున సినిమా విజువల్ గా చాలా రిచ్ గా ఉంటుంది.

హీరో పృథ్వీ సాయి దండమూడి మాట్లాడుతూ... ఐఐటీ కృష్ణమూర్తి సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పట్టాను. ఇన్ని రోజులు మంచి స్క్రిప్ట్ కోసం ఎదురుచూసా. ఇప్పుడు ఈ కథ నచ్చడంతో ఈ సినిమా చేయడానికి ఒప్పుకున్నా.

నటీనటులు: పృథ్వీ సాయి దండముడి, జిషు సెంగుప్తా, కబీర్ దుహాన్



సింగ్, బాబీ మిశ్రా

సాంకేతిక నిపుణులు:
దర్శకుడు – నవీన్ నలమాస
ఞూా – జగదీష్ చీకటి
ఎడిటర్– మార్తాండ్ కె. వెంకటేష్
ప్రొడక్షన్ డిజైనర్ – రాజీవ్ నాయర్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – మురళీ కృష్ణ రోంపల్లి
సహ దర్శకుడు – కోల శ్రీకాంత్
ప్రొడక్షన్ కంట్రోలర్ – రాంబాబు బత్తుల
కాస్ట్యూమ్ డిస్ట్రర్ – స్వాతి రెడ్డి
లైన్ ప్రొడ్యూసర్స్ – సార్థక్, అజిత్ కుమార్
ఆపరేటివ్ కెమెరామెన్ – రామ కృష్ణ
ఆర్ట్ అసిస్టెంట్ – రవి
ూా –వీర బాబు
మేకప్ – శివ
కాస్ట్యూమ్స్ – వెంకట్
అసోసియేట్ డైరెక్టర్లు – రత్న వాస్ రెడ్డి,
రాజ్ కిరణ్ యల్లా
సహాయ సంచాలకులు – సంపత్ వి,
మనోజ్ సత్తెనపల్లి
నిర్మాత – అమరేష్ చంద్ర సారంగి

ఘనంగా కొణిదెల పవన్ తేజ్ హీరోగా నటిస్తున్న "జంట" మూవీ టైటిల్, ఫస్ట్ లుక్ లాంఛ్ ఈవెంట్

జన తెలంగాణ సినిమా

కొణిదెల పవన్ తేజ్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా "జంట". ఈ చిత్రంలో పాడని కుమార్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని వసుంధర ఆర్ట్స్ బ్యానర్ పై రాజేష్ గునిశెట్టి, వీరు యాదవ్ నిర్మిస్తున్నారు. రూరల్ బ్యాక్ డ్రాప్ లో సాగే ఒక యూనిక్ లవ్ అండ్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా దర్శకుడు రాజశేఖర్ యాదవ్ రూపొందిస్తున్నారు. ఈ రోజు ఈ చిత్ర టైటిల్, ఫస్ట్ లుక్ లాంఛ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మెట్ల రమణబాబు, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మెట్ల రమణబాబు మాట్లాడుతూ – ఇక్కడ దసరా బుల్లోడు సినిమా నుంచి ఎన్నో మూవీస్ షూటింగ్స్ జరుపుకున్నాయి. జంట సినిమా చిత్రీకరణకు ఈ ప్రాంతాన్ని ఎంచుకోవడం సంతోషంగా ఉంది. కొణిదెల పవన్ తేజ్ కు హీరోగా ఇది రెండో సినిమా. జంట సినిమాతో కొణిదెల పవన్ తేజ్ మెగా ఫ్యామిలీలో మరో పెద్ద హీరోగా పేరు తెచ్చుకోవాలి. ఈ సినిమా టీమ్ అందరికీ నా బెస్ట్ విశెస్ అందిస్తున్నా. అన్నారు.

డీవోపీ రాహుల్ శ్రీ వాస్తవ్ మాట్లాడుతూ – రెండు నెలల అమలాపురంలో షూటింగ్ చేయబోతున్నాం. మీ అందరి సపోర్ట్ మా సినిమా షూటింగ్ కు కావాలి. మా డైరెక్టర్ నాపై నమ్మకంతో ఈ సినిమాలో తీసుకున్నారు. ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కష్టపడతాం. అన్నారు.

ఫైట్ మాస్టర్ గౌరీ శంకర్.వి.వి. మాట్లాడుతూ – మా డైరెక్టర్ గారు ఈ కథ చెప్పినప్పుడు ఈ సినిమాకు తప్పకుండా వర్క్ చేయాలనిపించింది. ఒక యుద్ధం ఊరి మీదకు వస్తే ఎలా ఉంటుందో ఆ ఎమోషన్స్ అన్నీ ఆయన స్క్రిప్ట్ లో చూశాను. ఒక కొత్త తరహా యాక్షన్ ను ఈ సినిమాలో చూడబోతున్నారు. అన్నారు.

అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ – ఆహ్లాదకర వాతావరణానికి నెలవైన అమలాపురంలో జంట సినిమా షూటింగ్ ప్రారంభం కావడం సంతోషంగా ఉంది. ఈ సినిమా టీమ్ అందరికీ నా బెస్ట్ విశెస్ అందిస్తున్నా. స్థానికంగా మరిన్ని సినిమాలు షూటింగ్స్ జరగాలి. అప్పుడే ఇక్కడ వారికి ఉపాధి, ఆదాయం లభిస్తాయి. హైదరాబాద్ లో సినిమా స్టూడియోస్ లా, ఇక్కడ ఉన్న లొకేషన్స్ తో నేచర్ స్టూడియో ఉందని చెప్పుకోవచ్చు. జంట సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా. అన్నారు.

ప్రొడ్యూసర్ రాజేష్ గునిశెట్టి మాట్లాడుతూ – ఈ సినిమా కోసం రెండేళ్లుగా వర్క్ చేసుకుంటున్నాం. మా సినిమా కంటెంట్ కు తగినట్లు అమలాపురంలోని లొకేషన్స్ యాప్ట్ అవుతాయని అనిపించి ఇక్కడికి వచ్చాం. అమలాపురం నుంచి వచ్చిన ప్రొడ్యూసర్స్ గా మా సినిమా ఇక్కడ స్థానికంగా షూటింగ్ జరుపుకోవడం సంతోషంగా ఉంది. ఈ స్క్రిప్ట్ ను మా డైరెక్టర్ రాజశేఖర్ తప్పితే మరొకరు డీల్ చేయలేరు. ఆయన వల్లే ఈ సినిమా ఇక్కడిదాకా వచ్చింది. ఈ సినిమాతో ఒక యూనిక్, క్రియేటివ్ డైరెక్టర్ టాలీవుడ్ కు రాబోతున్నాడని చెప్పగలను. ఈ సినిమా మంచి విజయం సాధిస్తుంది. ఈ మూవీకి వర్క్ చేసిన వాళ్లంతా గర్వంగా ఫీలవుతారు. అన్నారు.

హీరోయిన్ పాడని కుమార్ మాట్లాడుతూ – ఇది నాకు ఫస్ట్ తెలుగు మూవీ. ఈ సినిమాలో అవకాశం రావడం చాలా హ్యాపీగా ఉంది. మా



టీమ్ లోని ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్ చెబుతున్నా. ఈ సినిమాను పెద్ద హిట్ చేయాలని మీ అందరినీ కోరుతున్నా. ఈ సినిమా షూట్ లో జాయిన్ అయ్యేందుకు ఆత్రుతగా వేచి చూస్తున్నా. అన్నారు.

హీరో పవన్ తేజ్ కొణిదెల మాట్లాడుతూ – మా జంట చిత్రానికి శుభాకాంక్షలు అందజేసిన పెద్దలకు థ్యాంక్స్. మా సినిమాను మొదట్లో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరించాలని అనుకున్నాం. ఆంధ్రా వైపు కూడా మన సినిమాల షూటింగ్స్ జరగాలని మేమంతా డిస్కస్ చేసుకుని అమలాపురంకు షిఫ్ట్ అయ్యాం. మా సినిమా షూటింగ్ మొత్తం ఇక్కడే జరపబోతున్నాం. రెండేళ్లుగా నేను మా డైరెక్టర్ ఈ ప్రాజెక్ట్ మీద ట్రావెల్ చేస్తున్నాం. ఈ సినిమాను ఎలాగైనా హిట్ చేయాలని ప్రయత్నిస్తున్నాం. వేరే మూవీస్ ఆఫర్స్ వచ్చినా నేను ఈ చిత్రం కోసం వేచి చూస్తూ వచ్చాను. బలమైన కథతో ఈ సినిమా చేస్తున్నాం. ఈ చిత్రంలో హీరోగా నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. సినిమాలో మంచి ఎమోషనల్ డ్రైవ్, మాస్ ఎలిమెంట్స్ ఉంటాయి. ఇలాంటి కథ ఇప్పటిదాకా రాలేదని చెప్పగలను. మా సినిమా క్యాప్షన్ 'యుద్ధం రాముడితో కాదు రాజ్యంతో..'. ఈ క్యాప్షన్ చూసి చాలా మంది ఫోన్స్ చేస్తున్నారు. ఈ క్యాప్షన్ మా కథకు యాప్ట్ గా ఉంటుంది. జంట సినిమాతో బ్లాక్ బస్టర్ కొడుతున్నాం. అన్నారు.

నటీనటులు –కొణిదెల పవన్ తేజ్, పాడని కుమార్, అరుణ్ పాండియన్, కల్పలత, నవీన్ నేని, అశోక్, శ్రావణ సంధ్య, తదితరులు

టెక్నీషియన్స్

ఆర్ట్ డైరెక్టర్ – పెద్దిరాజు అడ్డాల
ఫైట్ మాస్టర్ – గౌరిశంకర్ వి.వి.
డీవోపీ – రాహుల్ శ్రీవాస్తవ్
మ్యూజిక్ – సుభాష్ ఇషాన్
డైలాగ్ రైటర్ – నత్మిక మధు
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – కె.ఎస్. రవిబాబు
ప్రొడ్యూసర్స్ – రాజేష్ గునిశెట్టి, వీరు యాదవ్
స్క్రిప్ట్, డైరెక్షన్ – రాజశేఖర్ యాదవ్
డిజిటల్ – వంశీకృష్ణ (సినీ డిజిటల్)
పీఆర్ఓ – గాండ్ల శ్రీనివాస్
పబ్లిసిటీ డిజైనర్ : ఏ జే ఆర్ట్స్ (అజయ్)

నిసా ఎంటర్ టైన్ మెంట్స్, సెవెన్ క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం.3 సినిమాకు "మోసపోయాం జానకి" టైటిల్ అనౌన్స్ మెంట్

జన తెలంగాణ సినిమా

సాయి సోహన్, విస్మయ శ్రీ , విష్ణు ఓయ్, నరేంద్ర రవి, హరితేజ, జీవన్ కుమార్, మురళీధర్ గౌడ్ ప్రధాన పాత్రల్లో నిసా ఎంటర్ టైన్ మెంట్స్, సెవెన్ క్రియేషన్స్ బ్యానర్స్ తమ ప్రొడక్షన్ నెం.3 చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ రోజు ఈ సినిమా టైటిల్ ను మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి "మోసపోయాం జానకి" అనే టైటిల్ ఖరారు చేశారు. ఈ చిత్రాన్ని ఒక డిఫరెంట్ క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ గా దర్శకుడు మధుసూధన్ రెడ్డి గోపు రూపొందిస్తున్నారు.

ముగ్గురు యువకులు డబ్బు సంచులతో అంబాసిడర్ కారు దగ్గరకు నడుచుకుంటూ వెళ్తున్న స్టిల్ తో డిజైన్ చేసిన "మోసపోయాం జానకి" సినిమా టైటిల్ అనౌన్స్ మెంట్ పోస్టర్ ఆసక్తి కలిగిస్తోంది. ప్రభుత్వం ఇప్పటికే రద్దు చేసిన కరెన్సీ నోట్లు కొన్ని వీరి సంచుల నుంచి కిందపడటం పోస్టర్ లో రివీల్ చేశారు. ఈ సినిమాను క్రైమ్ కామెడీ జానర్ లో మంచి ఎంటర్ టైన్ మెంట్ తో దర్శకుడు మధుసూధన్ రెడ్డి గోపు రూపొందిస్తున్నామని, రిచ్ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మాతలు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

నటీనటులు -- సాయి సోహన్, విస్మయ శ్రీ , విష్ణు ఓయ్, నరేంద్ర రవి, అజయ్, హరితేజ, జీవన్ కుమార్, మురళీధర్ గౌడ్, మాణిక్ రెడ్డి, తదితరులు

టెక్నికల్ టీమ్
ఆర్ట్ – తెనేటి విజయ్ చిన్న
కాస్ట్యూమ్ డిజైనర్ -- స్మిత రెడ్డి
పబ్లిసిటీ డిజైన్స్ -- అనిల్ -- భాను
లైన్ ప్రొడ్యూసర్ – జగదీశ్ తంగుడు
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్– ఎడ్వర్డ్ పేరేజి
లిరిక్స్ – కాసర్ల శ్యామ్, పూర్ణా చారి, సురేష్ గంగుల
ఎడిటర్ -- రవితేజ గిరిజాల
డీవోపీ -- మహిరెడ్డి పండుగుల
మ్యూజిక్ -- సురేష్ బొబ్బిలి



సమర్పణ – వాసుకి రెడ్డి పొద్దుటూరి
బ్యానర్స్ -- నిసా ఎంటర్ టైన్ మెంట్స్, సెవెన్ క్రియేషన్స్
కో ప్రొడ్యూసర్స్ -- జయకృష్ణ మామిడి, నవీన్ మునిగాల, వినోద్ దుడ్డు
ప్రొడ్యూసర్స్ -- నిశాంక్ రెడ్డి కుడితి, మహేందర్ రెడ్డి తిగుళ్ల
స్క్రిప్ట్, డైరెక్షన్ -- మధుసూధన్ రెడ్డి గోపు
మార్కెటింగ్ – విష్ణు తేజ్ పుట్ట
పీఆర్ఓ -- సురేష్ (ఎస్ కె మీడియా)

ప్రముఖ నటుడు గిరిబాబు ఇక లేరు

650కి పైగా చిత్రాల్లో నటన
నటుడు, దర్శకుడు, నిర్మాతగా బహుముఖ ప్రజ్ఞ
స్వస్థలం ప్రకాశం జిల్లా రావినూతలలో నేడు అంత్యక్రియలు



ఈనాడు-హైదరాబాద్, న్యూస్‌టుడే-మేదరమెట్ల: నటుడిగా వెండితెరపై నవరసాల్ని పండించి.. దర్శక నిర్మాతగా కొత్త రకమైన కథలకు జీవంపోసి కొన్ని తరాల ప్రేక్షకుల్ని అలరించిన సీనియర్ నటుడు గిరిబాబు (83) ఇక లేరు. కొంతకాలంగా వయసు సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న ఆయన చికిత్స కోసం ఈ నెల 11న సికింద్రాబాద్‌లోని కిమ్స్‌లో చేరారు. శనివారం మధ్యాహ్నం పరిస్థితి విషమించి తుదిశ్వాస విడిచారు.

ప్రకాశం జిల్లా కొరిశపాడు మండలం రావినూతలలో 1943 జూన్ 8న వ్యవసాయ కుటుంబంలో జన్మించిన గిరిబాబు.. చిన్నప్పట్నుంచే సినిమాలపై మక్కువ పెంచుకున్నారు. చదువుకునే రోజుల నుంచే నాటకాల్లో రాణిస్తూ 1973లో 'జగమే మాయ' సినిమాతో తొలి అవకాశాన్ని అందుకున్నారు. ప్రతినాయకుడి పాత్రతో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టినా, ఆ తర్వాత కథానాయకుడిగా, హాస్య నటుడిగా, సహాయ నటుడిగా 650కి పైగా సినిమాల్లో నటించారు. తెలుగుతోపాటు ఇతర భాషల్లోనూ సినిమాలు చేశారు. దాదాపు యాభయ్యేళ్ల పాటు సాగిన ఆయన సినీ ప్రస్థానంలో దర్శకుడిగా, నిర్మాతగా, రచయితగా ఎన్నో విజయాల్ని అందుకున్నారు. ఆయన నటించిన చివరి చిత్రం 'అన్నీ మంచి శకునములే'. గిరిబాబు భార్య శ్రీదేవి 2016లో కన్నుమూశారు. కుమారులు రఘుబాబు, బోస్‌బాబు, కుమార్తె మాధవి వారి సంతానం. రఘుబాబు హాస్యనటుడిగా విజయవంతంగా కొనసాగుతున్నారు. బోస్‌బాబు 'ఇంద్రజిత్' సినిమాతో కథానాయకుడిగా పరిచయమై, నటుడిగా కొనసాగుతున్నారు.

క్రమశిక్షణతో చిత్ర పరిశ్రమలో ఎదిగిన గిరిబాబు రాజకీయాలతోనూ అనుబంధాన్ని కొనసాగించారు. ఎన్టీఆర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని తెలుగుదేశం పార్టీలో చేరిన ఆయన ఆ తర్వాత వైఎస్ రాజశేఖరరెడ్డిని కలిసి కాంగ్రెస్ పార్టీ కోసం ప్రచారం చేశారు. వైఎస్సార్ మరణం తర్వాత వైకాపాతోనూ అనుబంధాన్ని కొనసాగించారు. గిరిబాబు మరణం చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదాన్ని నింపింది. అభిమానుల సందర్శనార్థం ఆయన భౌతికకాయాన్ని శనివారం రాత్రి వరకూ హైదరాబాద్‌లోని చలనచిత్ర వాణిజ్య మండలి ఆవరణలో ఉంచి, ఆ తర్వాత స్వగ్రామం రావినూతలకు తరలించారు. ఆదివారం అంత్యక్రియలు జరగనున్నాయని కుమారుడు రఘుబాబు తెలిపారు.

ప్రముఖుల సంతాపం

గిరిబాబు మరణం పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్, ఏపీ సీఎం చంద్రబాబు, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మాజీ ముఖ్యమంత్రి జగన్, సినీ నటులు చిరంజీవి, నందమూరి బాలకృష్ణ, మోహన్‌బాబు ఎక్స్ వేదికగా గిరిబాబుకు సంతాపం ప్రకటించారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు సంతాపం తెలిపారు.

మమ్ముట్టి చాలా రూడ్ అనుకున్నా..కానీ: ధనుష్

సినిమా ఇండస్ట్రీలో తొలి పరిచయాలు కొన్నిసార్లు అపార్థాలకు దారితీస్తుంటాయి. అయితే, మరోసారి కలిసి పనిచేసినప్పుడు ఆ అభిప్రాయాలు మారిపోతుంటాయి. సరిగ్గా ఇలాంటి అనుభవమే తనకు ఎదురైందని కోలీవుడ్ నటుడు ధనుష్ వెల్లడించారు. మలయాళ అగ్రనటుడు మమ్ముట్టి గురించి గతంలో తనకున్న అభిప్రాయం.. తాజాగా ఆయనతో కలిసి పనిచేశాక పూర్తిగా మారిపోయిందని చెప్పారు.

ధనుష్, మమ్ముట్టి గతంలో 2013లో వచ్చిన మలయాళ చిత్రం 'కమ్మత్ అండ్ కమ్మత్'లో కలిసి నటించారు. ఈ సినిమా ద్వారా ధనుష్ మలయాళ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. అయితే, ఇందులో ఆయన అతిథి పాత్రలో మాత్రమే కనిపించారు. మమ్ముట్టితో కలిసి కేవలం రెండు రోజులే పనిచేసే అవకాశం వచ్చింది. ఆ కొద్దిపాటి పరిచయంతోనే మమ్ముట్టి ప్రవర్తన తనకు కాస్త రూడ్‌గా అనిపించిందని ధనుష్ గుర్తుచేసుకున్నారు.

తాజాగా రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో తెరకెక్కిన 'ఓఎం' సినిమా కోసం వీరిద్దరూ మరోసారి కలిశారు. మమ్ముట్టితో ఎక్కువ సమయం గడిపే అవకాశం ధనుష్‌కు దక్కింది. కేవలం మూడు రోజుల్లోనే ఆయన గురించి తన అభిప్రాయం పూర్తిగా మారిపోయిందని చెప్పారు. "ఈ సినిమా కోసం మళ్లీ ఆయనను కలిశాను. మూడు రోజుల పాటు కలిసి పని చేసిన తర్వాత మమ్ముట్టి ఎంత మంచి వ్యక్తో అర్థమైంది. ఆయన చాలా ఆప్యాయంగా, ఎంతో వినయంగా, నిరాడంబరంగా ఉంటారు. ఇతరులకు సహాయం చేసే మనస్తత్వం ఆయనది. ఎంతో సరదాగానూ ఉంటారు. మమ్ముట్టి సర్ అంటేనే థగ్ లైఫ్" అని ధనుష్ ప్రశంసించారు. మమ్ముట్టిని మరింతగా అర్థం చేసుకోవడానికి ఆయన ఇంటర్వ్యూలను కూడా చూశానని ధనుష్ తెలిపారు. నవంబర్ 20న 'ఓఎం' ప్రేక్షకుల ముందుకు రానుంది.



Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775